V3 NEWS
లక్ష్యం సమాజహితం

www.vishvambhara.com
తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా...

తెలంగాణ । ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 । సంచిక: 24 హైదరాబాద్ సోమవారం । 27-05-2024 పేజీలు: 8 । వెల: రూ॥ 5



Ln. డా॥ కాచం సత్యనారాయణ
M.A,MSW,PGDCJ,LLB

# లెక్కాపత్రం ఏది..?

## గాలికొదిలేసిన ప్రాజెక్టుల భూములు

- వందలాది ఎకరాల భూములు కబ్జా
- అధికారుల నిర్లక్ష్యంతో ఏండ్లు గడుస్తున్నా..
- ప్రైవేటు వ్యక్తుల పేరు మీదే భూమి
- రైతు బంధు పేరుతో రూ.కోట్లు దుబారా
- లెక్కతేల్చేందుకు అధికారుల మల్లగుల్లాలు

**విశ్వంభర, నల్లగొండ బ్యూరో :** అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా ఒకటీ రెండూ కాదు వేల ఎకరాల ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోనే ఉండిపోయాయి. రూ.లక్షలు లక్షలు నష్టపరిహారం చెల్లించినా ఎప్పటిమాదిరిగానే వేల ఎకరాల భూములు ప్రభుత్వానికి కాకుండా పోయాయి. ఏండ్లు తరబడిగా ఇదే తంతు నడుస్తున్నా.. అధికారులు చోద్యం చూస్తుండడం గమనార్హం. నల్లగొండ జిల్లా పరిధిలో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రభుత్వం వేల ఎకరాలు సేకరించింది. అందుకు భూయాజమానుల కోసం పరిహారం సైతం చెల్లించింది. ఇంతవరకు బాగానే ఉంది. కానీ ఆ భూములను ప్రభుత్వం పేరు మీదకు మార్చడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపింది. దీంతో వేల ఎకరాల భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోనే బంధీగా ఉండిపోయాయి. తాజాగా ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుకు సంబంధించిన ప్రభుత్వ భూములు వివరాలపై ఆరా తీయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

మిగతా 2 లో





## తొమ్మిది మంది 'అకాల' మృతి

### రాష్ట్రంలో గాలివాన బీభత్సం

- నాగర్ కర్నూల్ జిల్లాలో ఏడుగురు, మేడ్చల్ జిల్లాలో ఇద్దరు మృతి
- రేకుల షెడ్డు కూలి నలుగురు మృతి, నలుగురికి గాయాలు
- పిడుగులు పడి ఇద్దరు, కారుపై ఇటుకలు పడి మరొకరు..
- బైక్‌పై చెట్టుకూలి ఇంకో ఇద్దరు మృత్యువాత
- రెండు జిల్లాల్లో తీవ్ర విషాదాన్ని నింపిన అకాల వర్షం

**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఈదురుగాలులు, వర్షానికి పిడుగులు పడి తొమ్మిది మంది మృతిచెందారు. ఈ బీభత్సానికి నాగర్ కర్నూల్ జిల్లాలో ఏడుగురు, మేడ్చల్ జిల్లాలో ఇద్దరు మృత్యువాత పడ్డారు. మరికొంతమంది గాయాలతో భయట పడ్డారు. నాగర్ కర్నూల్ జిల్లా తాడూరులో ఈదురుగాలులకు నిర్మాణంలో ఉన్న రేకుల షెడ్డు కూలి పదేళ్ల చిన్నారి సహా నలుగురు మృతి చెందారు. మరో నలుగురికి గాయాలు కాగా, ఒకరు సురక్షితంగా బయటపడ్డారు.

మిగతా 2 లో



## సీఎం రేవంత్‌రెడ్డితో బాలయ్య భేటీ

- బసవతారకం కేన్సర్ హాస్పిటల్ విస్తరణ
- రామకృష్ణా సినీ స్టూడియోస్ షిఫ్టింగ్ పైన చర్చ
- భూమి కేటాయించాలని కోరిన నందమూరి బాలకృష్ణ?

2 లో..





## 50 రోజుల్లోనే రూ.1100 కోట్ల కుంభకోణం

- అధికారంలోకి వచ్చీ రాగానే స్కాంలకు తెరలేపిన కాంగ్రెస్
- సన్నబియ్యం కొనుగోళ్లలో భారీగా అక్రమాలు
- గ్లోబల్ టెండర్ల పేరుతో కుంభకోణానికి తెరలేపిన సర్కార్
- బీఆర్ఎస్ బ్లాక్‌లో పెట్టిన సంస్థలకు టెండర్లు కట్టబెట్టేయత్నం
- రాష్ట్రంలోని 4 వేల మంది రైస్ మిల్లర్లకు బెదిరింపులు
- ఎఫ్‌సీఐ ఎందుకు స్పందించడం లేదో చెప్పాలి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్

2 లో..

## నేడే పోలింగ్

### నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీని ఎన్నుకోనున్న పట్టభద్రులు

- ఉప ఎన్నికల బరిలో 52 మంది అభ్యర్థులు
- ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 4,63,839 మంది గ్రాడ్యుయేట్స్
- మూడు జిల్లాల్లో 605 పోలింగ్ బూత్‌ల ఏర్పాటు
- ఎడమ చేతి మధ్య వేలుకు సిరా చుక్క వేయనున్న అధికారులు

2 లో..





## 'నేను ఉత్తమ్ కుమార్ రెడ్డిని.. ఖబడ్దార్'

- యూ ట్యాక్స్ ఆరోపణలపై ఉత్తమ్ ఘాటు రియాక్షన్
- ఢిల్లీకి డబ్బు పంపించే సంస్కృతి బీజేపీదే..
- రూ.200 కోట్ల ధాన్యానికి రూ.2వేల కోట్ల అవినీతి జరుగుతుందా..?
- ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డిపై మంత్రి ఉత్తమ్ ఫైర్

2 లో..

## పేదలు, బడుగుల పిల్లల్ని కాల్చి చంపావ్..

- ఇదేమైనా ఎన్ కౌంటర్లు చేసినట్టు అనుకుంటున్నావా?
- పరిటాల రవి హత్య కేసులో నీపై ఆరోపణలు లేవా..?
- దారి తప్పిన పోలీస్‌లా.. మతిస్థితితం లేకుండా మాట్లాడకు..!
- కొల్లాపూర్ కల్లోలిత ప్రాంతమా..? బుల్‌డోజర్ సంస్కృతి ఎవరిది..?
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మల్లు రవి ఘాటు వ్యాఖ్యలు

2 లో..

## పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌కు ఓటమే..

- పవర్ స్టార్ సినిమాలు చేసుకోవడమే బెటర్
- రిజల్ట్ తర్వాత క్లోజ్ కానున్న ఓ పార్టీ
- చంద్రబాబుకు రాజయోగం లేనట్టే..
- ప్రకంపనలు సృష్టిస్తోన్న వేణుస్వామి జోస్యం

3 లో..



## గుట్కా బ్యాన్

- నిషేధం విధించిన తెలంగాణ ప్రభుత్వం
- ఏడాది పాటు నిషేధం అమలు
- గుట్కా తయారీ, విక్రయాలు, నిల్వ ఉంచినా కఠిన చర్యలు
- ఉత్తర్వులు జారీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు

2 లో..



## 'రూ.30 కోట్లతో ఓట్ల కొనుగోలుకు బీఆర్ఎస్ రెడీ'

- ఈసీకి రఘునందన్ రావు ఫిర్యాదు
- ఎన్నికల ఇన్ చార్జీలకు బదిలీ చేసిందని లేఖ
- కెనరా బ్యాంక్ అకౌంట్ నంబర్‌తో సహా ఈసీకి అందజేత
- చర్యలు తీసుకోకపోతే ఓట్లు కొనుగోలు చేస్తారని ఆందోళన

2 లో..



## 'భారత్ కే అన్మోల్' జాతీయ అవార్డుకు డాక్టర్ సామల వెంకటరెడ్డి ఎంపిక

ది న్యూస్... యు లైక్ భారత్ కే అన్మోల్ పేరుతో గత 11 ఏళ్లగా 'భారత్ కే అన్మోల్' జాతీయ అవార్డులను ప్రదా నోత్సవం చేస్తోంది. ఈ ఏడాది భారత్ ప్రీమియర్ జాతీయ అవార్డు వేడుకకు డాక్టర్ సామల వెంకటరెడ్డి ఎంపికయ్యారు. ఇంటర్ నేషనల్ హుమన్ రైట్స్ ఎక్సెస్, ఎన్జీవో విభాగంలో సామల వెంకటరెడ్డి నామినేటెడ్ అయ్యారు. భారతదేశంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన సామాజిక సేవకులకు 'భారత్ కే అన్మోల్' అవార్డులను ప్రదానం చేస్తుంది. దీనిలో భాగంగా డాక్టర్ సామల వెంకటరెడ్డికి హైదరాబాద్‌లోని హెూటల్ తాజ్ డెక్కన్‌లో గ్లోబల్ పీస్ అంబాసిడర్ డాక్టర్ మహమ్మద్ నిజాముద్దీన్, ఈ కార్యక్రమ ముఖ్యఅతిథి ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు ఈ అవార్డును ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.

- విశ్వంభర, హైదరాబాద్

# తొమ్మిది మంది 'అకాల' మృతి

(మొదటిపేజీ తరువాయి)

వీరితోపాటు నాగర్ కర్నూల్ జిల్లాలోనే పిడుగులు పడి ఇద్దరు, కారుపై ఇటుకలు పడి మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. అలాగే మేడ్చల్ జిల్లాలో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులకు చెట్టుకూలి మరణించారు.

### తండ్రీ కూతురు సహా..

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు శివారులో సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో వ్యవసాయ పొలంలో నిర్మాణంలో ఉన్న రేకుల షెడ్డు కిందకు అక్కడే పని చేస్తున్న తొమ్మిది మంది వెళ్లారు. గాలి బలంగా వీయడంతో షెడ్డుపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి. ఒక్కసారిగా నిర్మాణంలో ఉన్న గోడ కూలిపోయింది. దీంతో గోడ పక్కనే ఉన్న యజమాని మల్లేశ్, అతని పదేళ్ల కుమార్తె సహా అక్కడ పని చేసే మరో ఇద్దరు కూలీలు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో నలుగురికి గాయాలు కాగా, ఒకరు సురక్షితంగా బయటపడ్డారు. మరోవైపు తెలకపల్లి మండలం కేంద్రంలో లింగాల రోడ్డులో పిడుగుపాటుకు గురై 13 ఏళ్ల బాలుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. బిజినెపల్లి మండలం నందివడ్డేమాన్ గ్రామంలో కూడా పిడుగుపాటుకు మరో వ్యక్తి చనిపోయారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మంతటి చౌరస్తాలో కారులో కూర్చున్న వేణుగోపాల్‌పై పక్కనే ఉన్న రేకుల షెడ్డు కూలి ఆయన అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.

### మేడ్చల్‌లో చెట్టుకూలి ఇద్దరు మృతి

మేడ్చల్ జిల్లా కీసర మండలంలో గాలి దుమారంతో కూడిన వర్షాల కారణంగా రోడ్డు పక్కన ఉన్న చెట్లు విరిగిపోయాయి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. తిమ్మాయిపల్లి గ్రామ సమీపంలోని కీసర నుంచి షామీర్ పేట వైపు ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. ఈదురు గాలికి వారిపై చెట్టువిరిగి పడింది. దీంతో వారిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే ఆ వ్యక్తిని ఈసీఐఎల్‌లోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. వారిద్దరూ యాదాద్రి జిల్లా బొమ్మల రామారం మండలానికి చెందిన నాగిరెడ్డి రామ్‌రెడ్డి, ధనుంజయగా గుర్తించారు.

# 50 రోజుల్లోనే రూ.1100 కోట్ల కుంభకోణం

- అధికారంలోకి వచ్చీ రాగానే స్కాంలకు తెరలేపిన కాంగ్రెస్
- సన్నబియ్యం కొనుగోళ్లలో భారీగా అక్రమాలు
- గ్లోబల్ టెండర్ల పేరుతో కుంభకోణానికి తెరలేపిన సర్కార్
- బీఆర్ఎస్ బ్లాక్‌లో పెట్టిన సంస్థలకు టెండర్లు కట్టబెట్టేయత్నం
- రాష్ట్రంలోని 4 వేల మంది రైస్ మిల్లర్లకు బెదిరింపులు
- ఎఫ్‌సీఐ ఎందుకు స్పందించడం లేదో చెప్పాలి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్

**విశ్వంభర, హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా అధికారంలోకి వచ్చిందో లేదో అలా అవినీతికి తెరలేపిందని, 50 రోజుల్లోనే రూ.1100 కోట్ల భారీ కుంభకోణానికి పాల్పడిందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. సన్నబియ్యం కొనుగోళ్లలో భారీ కుంభకోణం జరుగుతోందని ఆరోపిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆదివారం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 35 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు గ్లోబల్ టెండర్లు పిలవడం వెనక అధికార పార్టీ అవినీతి దాగుందని కేటీఆర్ చెప్పారు. ఒకరోజులో గైడ్ లైన్స్ జారీ చేసి అదేరోజు టెండర్లు ఆహ్వానించడం వెనక మతలబు ఇదేనని ఆరోపించారు. రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నా వారిని పక్కన పెట్టి గ్లోబల్ టెండర్లు పిలిచిందని ప్రభుత్వంపై మండిపడ్డారు. కేంద్రీయ బండార్ సంస్థ మనీలాండరింగ్ కు పాల్పడడంతో తమ ప్రభుత్వం బ్లాక్ చేయగా.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రూల్స్ బ్రేక్ చేసి కేంద్రీయ బండార్ తో పాటు నాలుగు సంస్థలకు వంతపాడుతోందని విమర్శించారు. ఈ సంస్థలు రాష్ట్రంలోని 4 వేల మంది రైస్ మిల్లర్లను బెదిరింపులకు గురిచేస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు. మధ్యాహ్న భోజన పథకం కోసం 2.20 లక్షల టన్నుల సన్న బియ్యం కొనుగోలు పేరుతో మరో కుంభకోణం జరిగిందని కేటీఆర్ ఆరోపించారు. ఈ రెండు స్కాంలు కలిపి రూ.1100 కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. ఈ స్కాంలలో హైదరాబాద్ నుంచి ఢిల్లీ పెద్దల దాకా అనేకమంది హస్తం ఉందన్న అనుమానం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా కేంద్రం కానీ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎఫ్‌సీఐ కానీ ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో కేంద్రం, ఎఫ్సీఐ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే తాము న్యాయ పోరాటానికి దిగుతామని, దోషులను ప్రజల ముందు నిలబెడతామని కేటీఆర్ హెచ్చరించారు.

# 'నేను ఉత్తమ్ కుమార్ రెడ్డిని.. ఖబడ్దార్'

విశ్వంభర, హైదరాబాద్ : యూ ట్యాక్స్, ఆర్ ట్యాక్స్ అంటూ సంచలన ఆరోపణలు చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ ఎల్పీ నేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఇటీవల ఉత్తమ్ కుమార్‌రెడ్డిపై వరుస ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ నేతలు చాలా మంది స్పందించారు కానీ.. ఉత్తమ్ కుమార్ మాత్రం సైలెంట్ గా ఉన్నారు. అయితే.. లేట్ అయినా లేటెస్టుగా సమాధానం చెప్పారు మంత్రి ఉత్తమ్. తాను ఉత్తమ్ కుమార్ రెడ్డిని అని.. ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేదే లేదని తేల్చి చెప్పారు. ఢిల్లీకి డబ్బు పంపించే సంస్కృతి బీజేపీలో ఉంది కానీ.. కాంగ్రెస్‌లో లేదని అన్నారు. ఇంతవరకు 200 కోట్ల రూపాయాల ధాన్యం కొనుగోలు మాత్రమే జరిగిందని.. అలాంటిది రూ.2వేల కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. బయట ఆరోపణలు చేసి.. సీఎం రేవంత్‌రెడ్డితో ల్యాండ్ సెటిల్‌మెంట్ విషయాలు మాట్లాడిన నువ్వా నాపై ఆరోపణలు చేసేది అని మహేశ్వర్ రెడ్డికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ మాటల్లో నిజం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖను బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిందనిని మండిపడ్డారు. రూ.11 వేల కోట్ల అప్పుల్లో ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో అవినీతి లేదని, రైతులకు మేలు చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# నేడే పోలింగ్

## నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీని ఎన్నుకోనున్న పట్టభద్రులు

**విశ్వంభర, హైదరాబాద్ :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. నేడు ఉదయం 8.00 గంటల నుంచి పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనుంది. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లను రెడీ చేశారు. మొత్తం 605 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మూడు జిల్లాల్లో కలిపి మొత్తం 4,63,839 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. ఈ ఉప ఎన్నికల్లో 52 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం వరంగల్, ఖమ్మం, నల్గొండ మూడు ఉమ్మడి జిల్లాల పరిధి 34 అసెంబ్లీ నియోజకవర్గాలలో విస్తరించి ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధికంగా 1,73,406 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. ఆ తర్వాత ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1,66,448 మంది, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1,23,985 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు.

### ఎడమ చేతి మధ్య వేలికి సిరా గుర్తు

అయితే.. ఇటీవల పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. దీంతో అప్పుడు ఓటు వేసిన చాలా మంది రేపు ఓటు వేస్తారు. వారికి ఇంకా చూపుడు వేలుకు సిరా చుక్క ఇంకా ఉంటుంది. దీంతో.. ఎలక్షన్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారికి ఏడమ చేతి చూపుడు వేలుకు సిరా గుర్తు ఉంటుంది.

ఈ ఎన్నికల కోసం ఎడమ చేతి మధ్య వేలికి సిరా గుర్తు అంటించాలని పోలింగ్ సిబ్బందికి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఓటింగ్ సమయంలో సిరా గుర్తు విషయంలో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూసుకోవాలని తెలిపింది. పొరపాటున కూడా చూపుడు వేలుకు సిరా గుర్తు వేయొద్దని స్పష్టం చేసింది. ఇక ఓటు వేసేవారు బ్యాలెట్ పత్రాలపై ఉండే అభ్యర్థులను ప్రాధాన్య క్రమంలో ఎంచుకోవాల్సి ఉంటుంది.

నిన్నటితోనే ఈ ఎన్నిక ప్రచారం ముగిసింది. మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికైన పల్లా రాజేశ్వర్ రెడ్డి తన ఎమ్మెల్సీ పదవీకి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికల్లో 4.63 లక్షల మంది పట్టభద్రులు తమ ఓటు వేయనున్నారు. దీని ఫలితం జూన్ 5న రానుంది.

# లెక్కా పత్రం ఏది..?

(మొదటిపేజీ తరువాయి)



దీంతో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, కాల్వలు తదితర భూముల లెక్క తెల్చేందుకు అధికార యంత్రాంగం మల్లగుల్లాలు పడుతోంది. అసలు జిల్లా పరిధిలో ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఎంత భూమి సేకరించామనే దానిపై అధికారులకు లెక్క తేలడం లేదు. సాగునీటి ప్రాజెక్టుల భూములపై 'విశ్వంభర' ప్రత్యేక కథనం.

### జిల్లాలో ఇదీ పరిస్థితి..

నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్, ఏఎమ్మార్పీ, ఎస్‌ఎస్‌బీసీ, డిండి, ఉదయ సముద్రం ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రధాన కాల్వలు, పంట కాల్వల కోసం ప్రభుత్వం వేల ఎకరాల భూమిని సేకరించింది. ఈ భూములకు సంబంధించి భూయజమానులకు నష్టపరిహారం చెల్లించారు. ఆ భూములను ప్రభుత్వం పేరు మీదకు మార్చాల్సి ఉంది. అయితే ఇటు రెవెన్యూ అధికారులు.. అటు నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో వేల ఎకరాలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోనే బంధీగా ఉండిపోయాయి. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాల్వల నిర్మాణం కోసం భూమి సేకరించడంలో చూపించిన శ్రద్ధను ఆ తర్వాత ఇరిగేషన్ శాఖ పట్టించుకోవట్లేదు. ప్రాజెక్టుల వినియోగానికి పోనూ మిగులు భూములపై కన్నేసి ఉంటే ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరేది.

### ఆయా ప్రాజెక్టుల కింద భూమి..

నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్‌బీసీ, ఏఎమ్మార్పీ, ఉదయ సముద్రం ప్రాజెక్టుల్లో భూమిని ప్రభుత్వం అధికంగా సేకరించింది. ప్రధానంగా ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులో అంతర్భాగంగా చేపట్టిన పెండ్లిపాకల రిజర్వాయర్ నిర్మాణం కోసం 1829 ఎకరాలు, డిండి జలాశయం కోసం 760 ఎకరాలు సేకరించింది. ఏఎమ్మార్పీ, ఎస్‌ఎల్‌బీసీలో ఇతర ప్యాకేజీలు, సాగర్ హైలెవల్ కెనాల్, లోలెవల్ కెనాల్.. ఇలా దాదాపు మొత్తంగా 23,911 ఎకరాలకు పైగా ప్రభుత్వం సేకరించింది. అయితే ఇన్ని వేల ఎకరాల భూమిలో సగానికి పైగా కబ్జాకు గురయ్యింది. ప్రధానంగా ప్రాజెక్టు కాల్వల వెంట బండ్లు, కాలినడక కోసం కేటాయించిన భూములన్నీ పక్కన ఉన్న భూముల్లో కలిపి పండించుకుంటున్నారు. మరో ప్రాజెక్టు అయిన ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం కింద 1449 ఎకరాలు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన డిండి ఎత్తిపోతల కింద ఐదు రిజర్వాయర్లు, కాల్వల కోసం ప్రభుత్వం ఇప్పటికే 7753 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది.

### ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి..

ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి భూమిని సేకరించింది. వాస్తవానికి నష్ట పరిహారం చెల్లించిన వెంటనే భూమిని ఇరిగేషన్ శాఖ పేరు మీదకు మార్చాలి. కానీ అలా జరగలేదు. దీంతో ఆ భూమి రైతుల పేరు మీదనే ఉంది. అలా ఏండ్ల తరబడి రైతుల పేరుతోనే ఉంటూ వస్తోంది. ప్రాజెక్టులు, కాల్వల నిర్మాణం పోనూ మిగిలిన భూములను గతంలో భూములు ఇచ్చిన వారే ఆక్రమించేశారు. ఇలా ఆక్రమణకు గురైన భూమి జిల్లా పరిధిలో వేల సంఖ్యలో ఉంది. ఇదిలావుంటే.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళన సమయంలోనూ అధికారులు వాటిని గుర్తించలేదు. అయింతే రైతులకు క్షేత్రస్థాయిలో తక్కువ విస్తీర్ణం ఉండి.. ఖాతాల్లో మాత్రం ఎక్కువ విస్తీర్ణం భూమి ఉంటోంది. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పెట్టుబడి సాయం(ఎకరాకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.5వేలు) రూపంలో ఖజానాకు భారీగానే గండి పడుతోంది.

### కాల్వల వెంటే అధికం..

రిజర్వాయర్లు, ప్రాజెక్టుల పరిధిలో మునిగిపోయిన భూములతో పెద్దగా సమస్య ఉండట్లేదు. ఎక్కడో ఒక చోట మినహాయిస్తే పెద్దగా మిగులు భూమి లేదు. కానీ ప్రధానంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న కాల్వలు, మేజర్లు, మైనర్, పంట కాల్వల నిర్మాణానికి సేకరించిన భూముల్లోనే పెద్దగా ఆక్రమణలకు గురయ్యాయి. కాల్వల వెంట కాలిబాట, బండ్లు పోయే దారి కోసం మూడు మీటర్ల నుంచి ఐదు మీటర్ల వరకు రెండు వైపులా సేకరించారు. వాటి మీదుగా రాకపోకలు తక్కువగా ఉండడమో.. అసలే లేకపోవడమో.. కంప చెట్లతో నిండిపోవడం వల్ల పక్క భూముల వారు వాటిని తమ భూమిలో కలిపేసుకున్నారు. ఇలా వేల ఎకరాల భూమి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోనే ఉండిపోయింది.

# పేదలు, బడుగుల పిల్లల్ని కాల్చి చంపావ్..

- ఇదేమైనా ఎన్ కౌంటర్లు చేసినట్టు అనుకుంటున్నావా?
- పరిటాల రవి హత్య కేసులో నీపై ఆరోపణలు లేవా..?
- దారి తప్పిన పోలీస్‌లా.. మతిస్థితితం లేకుండా మాట్లాడకు..!
- కొల్లాపూర్ కల్లోలిత ప్రాంతమా..? బుల్‌డోజర్ సంస్కృతి ఎవరిది..?
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మల్లు రవి ఘాటు వ్యాఖ్యలు



**విశ్వంభర, హైదరాబాద్ :** పేదలు, బడుగు బలహీన వర్గాల పిల్లలను కాల్చి చంపిన చరిత్ర ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ది అని కాంగ్రెస్ సీనియర్ నేత మల్లురవి అన్నారు. ప్రవీణ్ కుమార్ మతిస్థితితం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కొల్లాపూర్‌లో బుల్డోజర్లతో ఇళ్లు కూల్చుతున్నారనే ఆరోపణల్లో నిజం లేదని అన్నారు. అంతేకాదు.. బుల్‌డోజర్ సంస్కృతి తమది కాదని మల్లురవి ఆగ్రహం వ్యక్తం చేశారు. అచ్చంపేటలో ఏం జరిగిందని కల్లోలిత ప్రాంతంగా ప్రకటించాలో చెప్పాలని ఆర్ఎస్పీని డిమాండ్ చేశారు. ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో ఎన్ కౌంటర్లు చేసింది నువ్వు కాదా? అని నిలదీశారు. కరీంనగర్ ఎస్పీగా ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల పిల్లలను కాల్చి చంపిన చరిత్ర ప్రవీణ్ కుమార్ ది అని మల్లు రవి నిప్పులు చెరిగారు. ఇదేమైనా కల్లోలభరిత ప్రాంతాల్లో ఎన్ కౌంటర్లు చేసినట్టు అనుకుంటున్నావా? వాస్తవ పరిస్థితులు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ప్రవీణ్ కుమార్ గతంలో ఐపీఎస్ అధికారిగా పనిచేశారని, కానీ ఇప్పుడాయన దారితప్పిన పోలీసులా మాట్లాడుతున్నారని మల్లు రవి విమర్శించారు. నాడు కేసీఆర్ ఆదేశాలతోనే ప్రవీణ్ కుమార్ బీఎస్పీలో చేరారని, ఇప్పుడు కూడా కేసీఆర్, కేటీఆర్‌ల వ్యూహాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. అచ్చంపేటలో ప్రశాంతంగా పోలింగ్ జరిగిందని మల్లురవి అన్నారు. ఒకే ఒక్క చిన్న ఘటన జరిగిందని.. అది కూడా బీఆర్ఎస్ నేత పోలింగ్ స్టేషన్‌లో విధ్వంసానికి ప్రయత్నించాడని ఆరోపించారు. దానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పోలీసులపై చర్యలు తీసుకోవడం మొదలు పెడితే.. ప్రవీణ్ కుమార్ దగ్గర నుంచే ఆ చర్యలు మొదలు పెట్టాలని అన్నారు. పరిటాల రవి హత్య జరిగిన కేసులో ప్రవీణ్ కుమార్ పై కూడా ఆరోపణలు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. అప్పుడు అనంతపురం ఎస్పీగా ఆర్ఎస్పీ ఉన్నారని మల్లు రవి గుర్తు చేశారు. కొల్లాపూర్‌లో జరిగిన శ్రీధర్ రెడ్డి హత్య కేసులు పోలీసులు విచారిస్తున్నారని చెప్పారు. త్వరలోనే నిజాలన్ని బయటకు వస్తాయని అన్నారు. కేసీఆర్ చెప్తే ప్రవీణ్ కుమార్ బీఎస్పీలో చేరారని.. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంక్‌ను చీల్చడానికి ప్రయత్నించారని ఆరోపించారు. అది వర్క్ అవుట్ కాలేదు కాబట్టి డైరెక్ట్‌గా బీఆర్ఎస్‌లో చేరారని మల్లు రవి అన్నారు.

# కీరవాణి స్టూడియోకి సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణ రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ
- సంగీతం అందించాలని కీరవాణిని కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- మన రాష్ట్ర గీతానికి పొరుగు రాష్ట్రం వారు సంగీతం అందించడమేంటన్న టీసీఎంఏ
- అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ ఆదివారం కీరవాణితో రేవంత్ రెడ్డి సమాలోచనలు
- జూన్ 2న సోనియా చేతుల మీదుగా గీతం ఆవిష్కరణ



**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'కు సంగీతం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రముఖ సినీ సంగీత దర్శకుడు కీరవాణిని కోరడం... మన తెలంగాణ గీతానికి పొరుగు రాష్ట్రం వారు సంగీతం అందించడమేంటని తెలంగాణ సినీ మ్యూజీషి యన్స్ సంఘం (టీసీఎంఏ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడం తెలిసిందే. ఆ మేరకు టీసీఎంఏ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసింది. అయితే, ఈ అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ రాయదుర్గం లోని కీరవాణి స్టూడియోకి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర గేయం రికార్డింగ్ పూర్తయిన నేపథ్యంలో మరోసారి మార్పు లు, చేర్పులపై కీరవాణితో సీఎం రేవంత్ రెడ్డి సమా లోచనలు చేశారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్స వం నేపథ్యంలో, ఈ గీతాన్ని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చేతుల మీదుగా విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే వీలైనంత త్వరగా పాటకు ఫైనల్ మిక్సింగ్ చేయాలని కీరవాణి భావిస్తున్నారు. ఈ పాటను ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ 2003లోనే రాసిన సంగతి తెలిసిందే. ముందు నాలుగు చరణాలతో పాట రాసిన అందెశ్రీ... 2009 నాటికి పూర్తి పాటను రూపొందించారు. అప్పటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా ఈ గీతం విశేష ప్రజాదరణ పొందింది.

# సీఎం రేవంత్‌రెడ్డితో బాలయ్య భేటీ

**విశ్వంభర, హైతరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీడీపీ ఎమ్మెల్యే, నటసింహం నందమూరి బాలకృష్ణ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని సీఎం నివాసానికి వెళ్లి ముఖ్యమంత్రి అయిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సినీ ఇండస్ట్రీ సహా పలు అంశాలపై చర్చించారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక వీరిద్దరూ భేటీ కావడం ఇదే తొలిసారి. మొన్నటి దాకా ఏపీలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో అక్కడి ప్రచారంలో బిజీగా ఉన్న ఆయన హైదరాబాద్ వచ్చి ఇప్పుడు మళ్ళీ బసవతారకం ఆస్పత్రి నిర్వహణ బాధ్యతలతో పాటు సినిమాల్లో నిమగ్నమయ్యారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో బాలయ్యతో పాటు బసవతారక కేన్సర్ ఆస్పత్రికి చెందిన పలువురు ఉన్నారు. కొంతకాలంగా ఆ ఆస్ప్రతిని విస్తరించాలని బాలయ్య అనుకుంటున్నారు. ఈ విషయంపైనే సీఎంతో చర్చించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో హైదరాబాద్ శివారులో స్థలం కేటాయింపుసహా ఇతర అనుమతుల విషయంపై సీఎం రేవంత్‌ను నేరుగా కలిసి ఉంటారని చర్చసాగుతోంది. అదేసమయంలో హైదరాబాద్‌లోని రామకృష్ణా సినీ స్టూడియోస్‌ను ఆధునీకరించనున్నారు.

# గుట్కా బ్యాన్

**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గుట్కాను నిషేధించాలని కాంగ్రెస్ సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు గుట్కా తయారీ, అమ్మకాలపై నిషేధం విధిస్తూ ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది మే 24 నుంచి ఏడాది కాలం పాటు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. గుట్కా, పాన్ మాసాలలో ఆరోగ్యానికి హాని కలిగించే పొగాకు, నికోటిన్ ఉండడం మూలంగానే వాటిని నిషేధించినట్లు పేర్కొన్నారు. గుట్కాను తయారు చేసినా, నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అటు యువతపై ప్రభావం చూపుతున్న మాదకద్రవ్యాలపై ఇప్పటికే ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఈ క్రమంలోనే తాజాగా.. తెలంగాణ రాష్ట్రంలో గుట్కా తయారీ, అమ్మకాలను నిషేధిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదివారం జారీ చేశారు. ఆ ఉత్తర్వులో ఆహార భద్రత, ప్రమాణాల చట్టం, 2006లోని సెక్షన్ 30 లోని సబ్-సెక్షన్ (2)లోని క్లాజ్ కింద అందించబడిన అధికారాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# 'ఓట్ల కొనుగోలుకు బీఆర్ఎస్ రెడీ'

విశ్వంభ, హైదరాబాద్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీపై బీజేపీ నేత, మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు.. బీఆర్ఎస్ పార్టీ బ్యాంక్ ఖాతాను ఫ్రీజ్ చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్, రాష్ట్ర ముఖ్యఎన్నికల అధికారికి మెయిల్ ద్వారా లేఖ పంపారు. ఆ లేఖలో రఘునందన్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రూ. 30 కోట్లతో ఓట్ల కొనుగోలుకు బీఆర్ఎస్ పార్టీ తెరలేపిందని, బీఆర్ఎస్ అధికారిక కెనరా బ్యాంక్ ఖాతా నుంచి 34 మంది ఎన్నికల ఇంఛార్జిలకు నగదు బదిలీ చేసిందని రఘునందన్ రావు ఆరోపించారు. ఎన్నికల కమిషన్ వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల కమిషన్ వెంటనే చర్యలు తీసుకోకపోతే కోట్లాది రూపాయలు ఓట్లు కొనుగోలుకు వాడుతారని, వెంటనే అకౌంట్ లో డబ్బులు ఫ్రీజ్ చేసి విచారణజరపాలని రఘునందన్ రావు కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి రాసిన లేఖలో కోరారు. బ్యాంక్ అకౌంట్ వివరాలను కూడా ఆయన తన లేఖలో జత చేశారు.



# తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

**అంబర్‌పేట కాంగ్రెస్ నాయకులు**

**విశ్వంభర, అంబర్ పేట మే 26 :** ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని అంబర్ పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆదివారం నల్లకుంటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ఓబీసీ వైస్ చైర్మన్ కట్టెల సుభాష్, ఉమ్మడి ఏపీ పీసీసీ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ జీబీ. శ్యామ్ రావు, టీపీసీసీ కార్యదర్శి అజయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ హరినాథ్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బిట్స్ పిలానీ అయితే, కాంగ్రెస్ అభ్యర్థి పల్లీ బఠాణీ అంటూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కేటీఆర్ దృష్టిలో బిట్స్ పిలానీలో చదివిన వాళ్లే పట్టభద్రులని ఓయూ, కేయూలో చదివిన వారు పట్టభద్రులు కారా అని ప్రశ్నించారు. ఓయూ,కేయూల్లో చదువుకున్న పట్టభద్రులను అవమానపరిచేలా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను సుమోటగా తీసుకొని కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు. మా పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఓయూ, కేయూలోనే చదువుకున్నారని తెలిపారు. కేటీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ అభ్యర్థి కోసం కేవలం బిట్స్ పిలానీలో చదివిన వాళ్లనే ఓట్లు అడగాలని, ఓయూ, కేయూలో చదివిన పట్టభద్రులను ఓట్లు అడగవద్దని సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమి పాలు కాబోతున్నాడని గ్రహించిన కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ధైర్యంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మల్లన్నపై కేటీఆర్ కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మల్లన్న గెలిస్తే పట్టభద్రులు, నిరుద్యోగులు, మహిళల గురించి తన గళాన్ని వినిపిస్తారని చెప్పారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కే గోవర్ధన్ రెడ్డి, బీ కాంతారావు, సీహెచ్ మురళీకృష్ణ, శరత్, ఎన్ గిరి, ఎడ్ల నరేందర్ రెడ్డి, బీ శ్రవణ్ కుమార్, విజితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# బిమ్స్‌టెక్ చార్టర్ ప్రాంతీయ సహకారాన్ని పెంచుతుంది

**విశ్వంభర, బషీర్ బాగ్ మే 26 :** బిమ్స్ టెక్ చార్టర్ అమలు ప్రాంతీయ సహకారాన్ని మెరుగుపరుస్తుంది. ఈ దశ సభ్య దేశాలకు మైలురాయిగా నిలుస్తుంది. చార్టర్ అన్ని సభ్య దేశాలకు కలిసి పనిచేయడానికి చట్టపరమైన, సంస్థాగత ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుంది. తద్వారా సభ్యుల మధ్య సమన్వయం మెరుగుపడుతుంది. బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ-సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ (బిమ్స్ టెక్) చార్టర్ ఇటీవల మే 20 నుంచి అమల్లోకి వచ్చింది. గ్రూపింగ్ మొదటిసారిగా రూపొందించబడిన 27 సంవత్సరాల తర్వాత బిమ్స్‌టెక్‌లో భారత్‌తో పాటు శ్రీలంక, బంగ్లాదేశ్, మయన్మార్, థాయిలాండ్, నేపాల్, భూటాన్ ఉన్నాయి. గత సంవత్సరాల్లో బిమ్స్ టెక్ ను ప్రాంతీయ సహకారానికి వేదికగా మార్చడానికి భారతదేశం గట్టి ప్రయత్నాలు చేసింది. ఈ విషయంలో, విదేశాంగ మంత్రి డాక్టర్. ఎస్ జైశంకర్ 'ఎక్స్'లో బిమ్స్ టెక్ చార్టర్ అమలు సంపన్నమైన, శాంతియుత, స్థిరమైన పొరుగు దేశంగా భారతదేశం నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని వ్రాశారు. బిమ్స్‌టెక్ భారతదేశం నైబర్‌హుడ్ ఫస్ట్ యాక్ట్ ఈస్ట్ విధానాలను ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చార్టర్ అమలును ముఖ్యమైనదిగా అభివర్ణించారు. ఇది ఇతర దేశాలతో బిమ్స్‌టెక్ భాగస్వామ్యాన్ని పెంచుతుందన్నారు. వాస్తవానికి, మార్చి 30, 2022న కొలంబోలో జరిగిన ఐదవ బిమ్స్‌టెక్ సమ్మిట్‌లో అందరూ బిమ్స్‌టెక్ సభ్యులు చార్టర్‌పై సంతకం చేశారు. అయితే ప్రతి దేశం పత్రాన్ని ఆమోదించిన తర్వాత మాత్రమే ఇది అమలులోకి వస్తుంది, ఈ ప్రక్రియ చివరకు ఏప్రిల్ 2024లో పూర్తయింది. బంగాళాఖాతం చుట్టూ ఉన్న ఏడు దేశాల మధ్య మెరుగైన సహకారం కోసం ఈ చార్టర్ పటిష్టమైన చట్టపరమైన సంస్థాగత ఫ్రేమ్ వర్క్‌ను ఏర్పాటు చేస్తుంది.



# గాలివాన బీభత్సానికి అపార నష్టం

**యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు**

**జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ సత్యనారాయణ**

**విశ్వంభర, కోరుట్ల మే 26:** గాలివాన బీభత్సానికి పడిపోయిన విద్యుత్ స్తంభాలు, నియంత్రికలను జగిత్యాల సూపరింటెండెంట్ ఇంజనీర్ సత్యనారాయణ, మెటుపల్లి విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ పెండోట తిరుపతి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ.. సకాలంలో స్పందించి ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా, రాత్రి వరకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేసిన అధికారులు, సిబ్బందిని, సహకరించిన ప్రజలకు అభినందనలు తెలిపారు. శనివారం గాలివాన వలన విద్యుత్ శాఖకు సుమారు రూ. 15లక్షల నష్టం వాటిల్లింది. మేడిపల్లి మండలంలోని దమ్మన్నపేట, భీమారం మండలం లోని వెంకట్రావుపేట, ఒడ్యాడ్, కథలాపూర్ మండలం గాంభీర్ పూర్, తాండ్రియాల్ గ్రామాల్లో పడిపోయిన విద్యుత్ స్తంభాలను పరిశీలించి యుద్ధప్రతిపదికన పునరుద్ధరణ చేయాలని సూచించారు. స్థానిక వినియోగదారులు, రైతులు సహకరించాలని, విద్యుత్ సమస్యలను వెంటనే స్థానిక అధికారులకు తెలిజేయాలని కోరారు. ఆయన వెంట కోరుట్ల రూరల్ ఏడీఈ రఘుపతి, అంబారిపేట ఏఈ భూమేశ్వర్, నవీన్, మేడిపల్లి సబ్ ఇంజనీర్ సతీష్, మన్నెగూడెం సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్, సిబ్బంది అశోక్ రెడ్డి, మిష్కిన్, శ్రీనివాస్, రాజేష్ తదితరులు ఉన్నారు.

# జమ్ముూ కాశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హెూదా కల్పిస్తాం

**కేంద్రమంత్రి అమిత్ షా**

**విశ్వంభర, ఢిల్లీ :** లోక్ సభ ఎన్నికలు పూర్తి చేసుకున్న జమ్ముూ కాశ్మీర్ కు త్వరలో రాష్ట్ర హెూదా కల్పిస్తామని కేంద్రమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. అందుకు తమ ప్రణాళికలు అమలు అవుతున్నాయని తెలిపారు. ప్రముఖ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ... " కాశ్మీర్ ఏర్పాటు వాదులు సైతం ఈ ఎన్నికల్లో ఓటు వేశారు. అత్యధిక పోలింగ్ శాతం నమోదైంది. ఇది పెద్ద పరిణామమని భావిస్తున్నా. ఈ ప్రాంతంలో విజయవంతగా పోలింగ్ జరగడం... మోదీ సర్కార్ కి దక్కిన అతి పెద్ద విజయం. మా ప్రణాళిక ప్రకారం... వెనుకబడిన తరగతులు, అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన సర్వేలు జరుగుతున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 30 నాటికి అసెంబ్లీ ఎన్నికలు కూడా నిర్వహిస్తాం. ఎన్నికలు ముగిసిన వెంటనే ఈ ప్రాంతానికి రాష్ట్ర హెూదా కల్పిస్తాం. ఆ దిశగా కేంద్రం కృషి చేస్తోంది" అని షా పేర్కొన్నారు.






# పట్టభద్రుల ఉప ఎన్నికలో ఓటర్లు ఓటు వేయండి ఇలా..


**కలెక్టర్ హరిచందన**

**విశ్వంభర, నల్లగొండ మే 26 :** వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా ఓటర్లు ఓటు వేసే సందర్భంగా చేయదగినవి, చేయకూడని అంశాలపై కలెక్టర్, వరంగల్ -ఖమ్మం -నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ జిల్లా అధికారి దాసరి హరిచందన వివరంగా తెలియజేశారు. ఓటర్లు వారు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా బ్యాలెట్ పేపర్ తోపాటు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన వాయిలెట్ స్కెచ్ పెన్నును మాత్రమే ఉపయోగించాలని, ఓటరు ఓటు వేసేందుకు ఎంచుకున్న అభ్యర్థికి ఎదురుగా 1, లేదా 2, లేదా 3, 4 ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో పేర్కొనాల్సి ఉంటుందన్నారు. ఓటర్లు ఓటు వేసేటప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా భారతీయ సంఖ్యలైన 1,2,3, మార్క్ చేయాలని పేర్కొన్నిరు.
ఓటర్లు ఓటు వేసేటప్పుడు చేయకూడని అంశాలను బ్యాలెట్ పేపర్ పై ఇద్దరు అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు 1వ సంఖ్య ఇవ్వకూడదు బ్యాలెట్ పేపర్ పై సంతకం చేయడం, లేదా ఇనిషియల్ వేయటం వంటివి రాయకూడదని హెచ్చరిం చారు. అలాగే బ్యాలెట్ పేపర్ పై రైట్ మార్క్ టిక్ చేయడం లేదా ఇంటు మార్కు పెట్టడం వంటివి సైతం చేయకూడదు ఒకే అభ్యర్థికి రెండు ప్రాధాన్యతలు ఇవ్వకూడదు.

# పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌కు ఓటమే..

- పవర్ స్టార్ సినిమాలు చేసుకోవడమే బెటర్
- రిజల్ట్ తర్వాత క్లోజ్ కానున్న ఓ పార్టీ
- చంద్రబాబుకు రాజయోగం లేనట్టే..
- ప్రకంపనలు సృష్టిస్తోన్న వేణుస్వామి జోస్యం

**విశ్వంభర, హైదరాబాద్ :** ఏపీలో ఎన్నికల ఫలితాలపై రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉత్కంఠ కొనసాగుతోంది. ప్రచారం శైలి, పోలింగ్ సరళి చూసిన తర్వాత ఫలితాలను అంచనా వేయడం ఎవరితరం కావడం లేదు. అన్ని పార్టీ బయటకు ధీమాగా కనిపిస్తున్నా.. ఎక్కడో తెలియని భయాందోళనలో ఉన్నాయి. ఇక రాజకీయ విశ్లేషకులకు కూడా ఈసారి జరిగిన పోలింగ్ విధానం అంతుపట్టడం లేదు. దీంతో ఎవరు గెలుస్తారో అంత సులభంగా చెప్పలేక పోతున్నారు. ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది అనేది ఒక టెన్షన్. అయితే.. పిఠాపురంలో పవన్ పరిస్థితి ఏంటీ అనే విషయంలో కూడా డబుల్ టెన్షన్ పట్టుకుంది. ఇదంతా ఎలా ఉన్నా ఏపీలో రాజకీయాలపై ప్రముఖ జ్యోతిష్యుడు వేణుస్వామి సంచలన కామెంట్స్ చేశారు. మరోసారి జగన్ సీఎం అవుతారని చెప్పారు. చంద్రబాబుకు రాజయోగం లేదని అన్నారు. ఇక పవన్ కల్యాణ్ సినిమాలు చేసుకుంటే మంచిదని తేల్చేశారు. పవన్ ప్రభావం ఏపీలో ఉండదని చెప్పారు. పిఠాపురంలో కూడా ఆయన గెలవడం కష్టమేనని అన్నారు. ఎన్నికల తర్వాత ఏపీలో ఓ పార్టీ ఉండదని జోస్యం చెప్పారు. అయితే.. ఆయన పార్టీ పేరు చెప్పలేదు. కానీ.. వేణు స్వామి చెప్పే విధానం బట్టి జనసేన ఉండదా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.



**వేణుస్వామి జ్యోతిష్యం జ్యోతిష్యం ఫలిస్తుందా..?**

గతంలో కూడా ఏపీ రాజకీయాలపై చాలా సార్లు వేణుస్వామి జ్యోతిష్యం చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని అన్నారు. కానీ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆయనను చాలా మంది ట్రోల్ చేశారు. మరి ఏపీ విషయంలో వేణుస్వామి జ్యోతిష్యం నిజం అవుతుందో లేదో చూడాలి. ఆయన మాత్రం తన దగ్గర ఉన్న జగన్, చంద్రబాబు, పవన్ జాతకాలు చూసి చెప్పానని అన్నారు. గ్రౌండ్ లో ఉండే రాజకీయాలు తనకు తెలియదని.. కేవలం రాశులు, నక్షత్రాలు చూసి మాత్రమే చెప్పానని అన్నారు.

# ఆ కంపెనీ ఎక్కడికి పోయింది కేటీఆర్..

**శ్రీధర్‌రెడ్డి సూటి ప్రశ్న**



**విశ్వంభర, హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం నుంచి కంపెనీలు తరలిపోతున్నా యని కేటీఆర్ ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ చెప్పిన కార్నింగ్ అనే సంస్థతో తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకోలేదని అన్నారు. అలాంటి ది తెలంగాణ నుంచి ఆ కంపెనీ వెళ్లిపోయిందని ఎలా చెబుతారని ప్రశ్నించారు. వెళ్లిపోయాయంటున్న ఆ కంపెనీలు ఎక్కడికి వెళ్లిపోయాయో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే తెలంగాణకు పెట్టుబడులు పెరిగాయని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయంలో తెలంగాణకు రూ. 20 వేల కోట్ల పెట్టుబడులు వస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రూ. 40 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని అన్నారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే మరో రూ. 9 వేల కోట్లు పెట్టుబడులు రానున్నాయని చెప్పారు.

**హరీశ్‌రావుకు దమ్ముందా..?**

ఇక మాజీ మంత్రి హరీశ్ రావుకు శ్రీధర్ బాబు కూడా గట్టిగానే కౌంటర్ వేశారు. వరంగల్‌లోని ఎంజీఎంలో హాస్పిటల్‌లో జనరేటర్ ప్రాబ్లమ్ వల్ల పవర్ పోయిందని అన్నారు. అంతేకానీ.. కరెంట్ కోతలు కూడా లేవని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంజీఎంలో 120 సార్లకు పైగా కరెంట్ సమస్య వచ్చిందని గుర్తు చేశారు. పేషేంట్లను ఏకంగా ఎలుకలు కొరికాయని అన్నారు. దీనపై దమ్ముంటే హరీష్ రావు సమాధానం చెప్పాలని సవాల్ చేశారు.



# గణనాథుడికి వెండి చెవి తొడుగులు అందజేత

**విశ్వంభర, షాద్ నగర్ మే 26 :** షాద్ నగర్ పట్టణంలోని శివమాతి గీతా మందిరం ప్రాంగణంలో గణనాథుడికి దాదాపు 45 తులాలతో చేయించిన వెండి చెవి తొడుగులను గార్లపాటి నవీన్ కుమార్ దంపతులు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు లస్కర్ ఆంజనేయులు, సభ్యులు రేటికల్ నందీశ్వర్, కృష్ణయ్యలకు ఆదివారం అందించారు. ఈ సందర్భంగా అర్చకులు సంతోష్, ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వెండి చెవి తొడుగులను గణనాథుడికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు ఎంసాని శ్రీనివాస్, పెంద్యాల జగదీశ్వర్, ఉప్పల శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# ముగిసిన బీపీఎల్ 7 క్రికెట్ టోర్నీ

**విశ్వంభర, షాద్‌నగర్ మే 26 :** షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండలం బూర్గులలో గత 25 రోజుగా కీర్తిశేషులు చిన్న చిన్నోళ్ల జంగమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన బీపీఎల్ 7 క్రికెట్ టోర్నీలో 54 నాలుగు టీంలు పాల్గొన్నాయి. ఆదివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో మొదటి బహుమతిగా బూర్గుల సీనియర్ టీం రూ. 80,000, తిరుమలగిరి జట్టు రన్నర్ గా రూ. 40,000 నగదు, బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఫరూక్ నగర్ మండలాధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, ఫరూక్నగర్ జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి, బూర్గుల మాజీ సర్పంచ్ అరుణ శివకుమార్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, లింగారెడ్డి గూడా అశోక్, ఆగిరి శేఖర్, దేవగిరి నవీన్ పాల్గొన్నారు.



# ఆర్ఎస్పీ వర్సెస్ బల్మూరి వెంకట్

**విశ్వంభర, తెలంగాణ :** తెలంగాణలో మరోసారి జీవో 46 చర్చకు వచ్చింది. ఈ అంశంపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ జోవో రద్దు చేస్తామని అధికారంలో వచ్చి కాంగ్రెస్.. నిరుద్యోగులకు మొండిచేయి చూపించిందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్విట్టర్‌లో విమర్శించారు. దీనిపై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జీవో 46 తెచ్చింది ఎవరు? దాని పైన పిల్ వేసింది ఎవరు? చరిత్రను మరిచారా అని ప్రశ్నించారు. ఆ జీవో తెచ్చి.. నిరుద్యోగులపై రుద్దింది.. బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. మీరే జీవో ఇచ్చి మీరే పిల్ వేసి లబోదిబోమనడం సమంజసమేనా అని ప్రశ్నించారు. కనీసం జనం ఏం అనుకుంటారో అని కూడా ఆలోచించకుండా నోటికొచ్చిన విమర్శలు చేయడం తగునా అని నిలదీశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ జీవో ఇచ్చినపుడు మీరంతా తాగి ఉన్నారా? లేకపోతే.. ఇప్పుడు ఓటమిని జీర్ణించుకోలేక తాగి ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారా? అని ధ్వజమెత్తారు. ఇక బీఆర్ఎస్ ఎన్ని డ్రామాలు ఆడినా విద్యార్థులు, నిరుద్యోగులు ఆ పార్టీని నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఎమ్ఎల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు బీఆర్ఎస్‌కు బుద్ధి చెబుతారని వెంకట్ జోస్యం చెప్పారు. బీఆర్ఎస్‌కు ఈ విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదని అన్నారు. కానీ.. ప్రభుత్వం తరుపున విద్యార్థులకు, నిరుద్యోగులకు అండగా ఉంటానని చెప్పారు. జీవో 46 రద్దుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. త్వరలోనే ఈ కమిటీ సూచనల మేరకు అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ వైఖరేంటీ?



- మన్నారం నాగరాజు
రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ లోక్‌సత్తా పార్టీ
ఫోన్ : 95508 44433

**బడుగుజనంపై బాధ్యత మరుస్తున్న ప్రభుత్వాలకు బలహీనవర్గాలు ప్రతి క్షణం గుణపాఠం చెబుతాయని చరిత్ర చెబుతున్న సత్యం. ఎందుకంటే, ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో బలహీన వర్గాల ప్రజానీకం ఇంకా చాలా ఇబ్బందులు పడుతున్నాయి. రాష్ట్రంలో బీసీల ఆర్థిక, రాజకీయ సామాజిక అభ్యున్నతిలో ప్రభుత్వ విధానం సరిగా లేదని చెప్పాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2వ సారి అధికారంలోకి వచ్చాక బీసీ రిజర్వేషన్ల పట్ల తీవ్ర అభ్యంతరకర వైఖరిని అవలంభించింది. గతంలో కేసీఆరే స్వయంగా రాష్ట్రంలో బీసీల పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని రిజర్వేషన్లు 50 శాతమే ఉండాలని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. కానీ అందుకు పూర్తి భిన్నంగా బీసీలకు రిజర్వేషన్లు తక్కువ ఉండాలని చెప్పటానికి కోర్టులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాగీరు కాదని కేసీఆర్ బహిరంగంగానే ప్రకటించిన విషయం మరువరాదు. రాష్ట్రంలో బీసీల సంఖ్య దాదాపు 56% ఉన్నట్లు కేసీఆర్ ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం తేలింది. అందుకే తమిళనాడు తరహాలో మన రాష్ట్రం లో కూడా రిజర్వేషన్లను 61 శాతానికి పెంచవచ్చని గత ముఖ్యమంత్రే స్వయంగా ప్రకటించి, ఆ తర్వాత అందుకు విరుద్ధంగా వ్యవహరించడం దారుణం.**

## అధికారం కోల్పోయిన బీసీలు

కాగా గత జులైలో అసెంబ్లీలో మున్సిపల్ చట్టానికి సవరణ చేస్తూ బిల్లు ప్రవేశపెట్టారు. చట్టంలో బీసీలకు ఇంత వరకు కొనసాగిన రిజర్వేషన్లను సుప్రీంకోర్టు వల్ల తగ్గించాల్సి వస్తుందని రిజర్వేషన్లు పెంచకుండా తప్పించుకునే ప్రయత్నం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీరాజ్ చట్టాన్ని సవరిస్తూ 34% నుంచి 22%నికి రిజర్వేషన్లను తగ్గిస్తూ తెచ్చిన ఆర్డినెన్స్ వల్ల బీసీలు తీవ్రంగా నష్ట పోవాల్సి వచ్చింది. సాధారణంగా రాష్ట్రంలో సర్పంచుల్లో 1900, ఎంపీటీసీల్లో 972, జడ్పీటీసీల్లో 9, ఎంపీపీలో 8-8, జడ్పీ ఛైర్మన్లలో 6 స్థానాలను బీసీలు కోల్పోవాల్సి వచ్చిందని అధికార గణాంకాలే చెబుతున్నాయి. ఆ విధంగా బీసీల అవకాశాలను దెబ్బకొట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావడం వల్ల బీసీలు రాజకీయంగా నష్టానికి గురయ్యే పని చేసింది. పంచాయితీ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న పిటిషన్‌పై స్పందించిన హైకోర్టు గతంలో బీసీల గణన చేపట్టాలని ఉత్తర్వులు విడుదల చేసింది. బీసీ కమిషన్ ద్వారా మరోసారి కులాల వారీగా లెక్కింపు చేపట్టాలని ఆదేశించింది. కోర్టు చెప్పినా కూడా బీసీ జనగణన పూర్తి కాలేదు.

### ఆర్డినెన్స్ జారీ చేయడం సరైనదా?

2014 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అమలు చేసిన 80.66% రిజర్వేషన్లలో బీసీలకు 34% కేటాయించారు. పంచాయితీ ఎన్నిక కోసం 2018 జూన్, జులై నెలల్లో ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల్లోనూ ఈ గణాం కాలనే పొందుపర్చారు. ఇప్పుడేమో పంచాయతీరాజ్ చట్టంలో పేర్కొన్న నిబంధనలను సవరించేందుకు ఆర్డినెన్స్ ద్వారా ప్రత్యేక క్లాజు రూ పొందించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50% మించకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని చెబుతున్న ప్రభుత్వానికి మైనార్టీకి 12% రిజర్వేషన్లు కల్పిస్తే 50% దాటుతుం దని తెలియదా? బీసీలకు 10% రిజర్వేషన్లు తగ్గిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయడం సరైనదా?





రిజర్వేషన్లు తగ్గింపు ఆలోచనలో స్పష్టమైన వైఖరి లేదు.

## ఎంబీసీలకు 75 ఏళ్లుగా నో చాన్స్..

2014లో 3600 గ్రామాలను బీసీలకు కేటాయించారు. అందులో 90% స్థానాలను బీసీల్లో 112 కులాల్లో కేవలం 5, 6 కులాలే కైవసం చేసుకున్నాయి. రాష్ట్రంలోని సుమారు 12,751 గ్రామ పంచాయతీలకు ఆనాడు సకల జనుల సర్వేలో ప్రభుత్వం గుర్తించిన బీసీల (సుమారు 54%)ని ప్రామాణికంగా పరిగణించాలి. ఇక నేడు ఎంబీసీలు ఆత్మగౌరవం కోరుకోవడమనేది అతి ముఖ్యమైనది. ఎంబీసీలు అత్యంత వెనుకబడిన అల్ప సంఖ్యాక కులస్థులు దేశ జనాభాలో 20%గా ఉన్నారు. వీరికి రాజకీయాల్లో 75 ఏళ్లుగా ప్రాతినిధ్యం లేదు. సంచార కులాల్లో గంగిరెద్దులు, సంచార కులాలు, పరికి మొగ్గలు, బాల సంతులు, బహూరూపులు, గుండ్ల పాలమూల, మొండి బండ, నిసార్, జోగి, దొమ్మరి, పిచ్చకుంట్ల, బుడిముక్కల, సేవా కులాలైన చాకలి, మంగలి, కుమ్మరి, కంసాలి, కమ్మరి, వడ్రంగి, వడ్డెర, బెస్త, జైలు కమ్మర (గిసాడి) గాడియా లోహార్ నార్త్, బాగోతుల, అద్దపు వారు, బొప్పల తోలు బొమ్మలాట వారు, గంజి కూటివారు, గౌడ జెట్టి వారు, కాకి పడగల, ఓడ్ (ఒడ్డు), పటం, మానయ్యలు, రామ జోగి, రామ జోగుల, శ్రీ క్షత్రియ రామ జ్యోగి, సన్నాయిల, తెరచీరల, గౌలి, సారోట్లు, ఆహీర్ యాదవ్, అరవ కోమటి, కుల్ల కడిగి, ఏనోటి తదితర మొత్తం 105 కులాలుగా, ఎంబిసి సంచార కులాలు బిసి జాబితాలో 349గా ఉన్నారు. వీరు ఎలాంటి గుర్తింపుకి నోచుకోకుండా కటిక దరిద్రంతో బతుకుతున్నారు. వీరికున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక, అంటరానితనాన్ని పాలకులు గుర్తించాల్సిన అవసరం ఉంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను ఎ, బి, సి, డిలుగా వర్గీకరించి పై అన్ని కులాలకు ఎన్నికల్లో పాల్గొనే అవకాశం కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపైనే ఉందనే విషయాన్ని మరువరాదు.

## రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏం చేస్తుందో..

కర్ణాటకలో బీసీ కమిషన్‌కు చట్టబద్ధత ఇచ్చిన సిద్ధరామయ్య ప్రభుత్వం బీసీల కోసం 2వేల కోట్లు నిధులు కేటాయించారు. ఆంధ్రప్ర దేశ్లో సీఎం జగన్మోహన్ రెడ్డి బీసీ కమిషన్‌కు చట్ట బద్ధత కల్పించారు. బీసీల అభ్యున్నతికి గత సీఎం కేసీఆర్‌కు ఏపాటి చిత్తశుద్ధి ఉందో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన తర్వాత కొత్త కార్పొరేషన్లను ఏర్పాటు చేశారు. కానీ రాష్ట్రంలో కుల గణాంకాలు చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుచూపుగా కులగణంకాలు చేస్తారా లేదా అనేది వారి విజ్ఞతకే విడిచిపెడదాం. బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో చేస్తానన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు చేస్తుందో లేదో! 75 సంవత్సరాలుగా పాలకులు ఒక పక్కన మోసం చేస్తూ సరైన నిధులను ఇవ్వకుండా, వారికి రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిన బాధ్యత పాలకులనేది తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన దుస్థితి కాంగ్రెస్ కూడా వస్తారనేది నగ్న సత్యం.



# "నవభారత నిర్మాత పండిత నెహ్రూ"

## మే 27.. చాచా నెహ్రూ వర్ధంతి

హిందూ స్త్రీల దాస్య విముక్తికి, సమానత్వ సాధనకు కృషిచేసి సంఘ సంస్కరణ కర్తగా, స్వతంత్ర భారతావని సాంప్రదాయాలు, విధానాల రూపశిల్పిగా, నవభారత నిర్మాతగా, పేరెన్నిక గన్నారు చాచా నెహ్రూ. వివాహం కనీస వయస్సును, 12 నుండి 15 కి పెంచడం, సతులు... పతుల నుండి విడాకులు తీసుకుని ఆస్తి వారసత్వ హక్కు పొందడం, వరకట్న పద్ధతిని చట్టవిరుద్ధం చేయడం, దేశ తొలి ప్రభుత్వాధినేతగా, సమాజ సంస్కరణలలో సఫలీకృతులయ్యారు జవహర్ లాల్. న్యాయవాదిగా పరిపూర్ణ రాజకీయ-వేత్తగా, రచయితగా, దేశ స్వాతంత్ర్యానంతరం తొలి ప్రధానిగా, భారత రాజకీయాలను అత్యంత ప్రభావితం చేసిన నెహ్రూ ..గాంధీ కుటుంబ మూలపురుషుడిగా సుపరిచితుడు. ఆయన నేటి ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాద్ నగరంలో కాశ్మీరీ బ్రాహ్మణ వంశంలో, ధనిక కుటుంబంలో, ప్రముఖ న్యాయవాది మోతిలాల్ నెహ్రూ, స్వరూప రాణిల తొలి సంతానంగా నవంబర్ 14, 1889లో జన్మించారు.

ఆయన విదేశాల్లో చదువులు ముగించుకొని ఇండియాకు వచ్చిన కొద్ది ఏళ్లకు అంటే 1919లో జరిగిన జలియన్వాలా బాగ్ దుర్ఘటనకు ప్రభావితుడయ్యారు. మొదట మోతిలాల్ నెహ్రూ కుమారుని నిర్ణయాన్ని వ్యతిరేకించినా, తర్వాత ఆయన సైతం సంగ్రామంలో భాగస్వామి అయినాడు. అనంతరం మహాత్ముని నమ్మిన బంటుగా నెహ్రూ గుర్తింపు పొందాడు. జైలు జీవితం సమయంలోనే 1934 లో "గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ', 1936 లో తన జీవిత చరిత్ర 1946లో "ది డిస్కవరీ ఆఫ్ ఇండియా" రచనలు పూర్తిచేశాడు. తొలిసారిగా గాంధీ నాయకత్వ పోరాటంలో, 1929 లో భారత జాతీయ కాంగ్రెస్ నేతగా, లాహోర్ సమావే శాలకు నాయకత్వం వహించాడు. 1936, 1937, 1940 లలో, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైనాడు. 1947 నుండి 64 వరకు దేశ ప్రధానిగా ఉన్న నెహ్రూ, సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపులో ప్రధాన పాత్ర పోషించి, 1952 లో దేశ తొలి ప్రధాని గా ఎన్నుకొనబడినాడు. 1947 ఆగస్టు 15న స్వతంత్ర్య భారత పతాకాన్ని ఎగరవేసిన తొలి భారతీయుడిగా, గౌరవం దక్కించుకున్న ఘనత ఆయనది. నెహ్రూ 1964 మే 27న తన 74వ ఏట పరమపదించాడు. ఆయన అనుభవాన్ని రంగరింప చేసుకున్న కూతురు ఇందిర, మనమడు రాజీవ్, ప్రధాని పదవులు పొందడానికి స్ఫూర్తిపొందార నాడంలో రవ్వంతైనా అతిశయోక్తి లేదు.

- రామ కిష్టయ్య సంగనభట్ల
9440595494

# పేదరికానికి అడ్డుకట్టలో పాలకుల వైఫల్యాలు

**హింసకు అత్యంత హీనరూపం పేదరికం అనేది మహాత్మాగాంధీ మాట. పేదరికం ఒక సామాజిక, ఆర్థిక సమస్య. ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహ వసతి, దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం అంటారు. పేదరికంతో బాధపడుతున్న వారిని "పేదలు" అంటారు. పేదలకు ప్రధాన ఆదాయ వనరు ఉపాధి. కాబట్టి, ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సరైన ఉపాధి అవ కాశాలు లేని ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కష్టమైన పని. పేదరిక నిర్మూలన, సామాజిక పురోగతి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయి". ప్రజల చేతుల్లో డబ్బు ఉన్నంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినట్లు కాదు. వారికి విద్య, వైద్యం, రుణ సదు-పాయం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి. అవన్నీ లేవంటే సమగ్ర అభివృద్ధి జరగడం లేదని భావించాలి.**



## ఐక్యరాజ్య సమితి ఆందోళన

ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలన్నది ఒకటి. కానీ, ఆ గడువు పూర్తయ్యే నాటికి కూడా ప్రపంచ జనాభాలో ఆరు శాతం మంది అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువనే ఉంటారని 2019 జూలైలో ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు "పేదలకు బాగానే అందుతున్నాయి. కానీ, నిరుపేదలకు అందడం లేదు". కొందరి గుప్పిట్లోనే సంపద 'దారిద్యానికి అంతం పలికి సంపదను సమానంగా పంపిణీ చేద్దాం' పేరిట ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది. 101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం 18 ఏళ్లలోపువారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8 శాతం చిన్నారులు ఆ దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. 1990 నుంచి 2015 వరకు ప్రపంచంలో అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (రోజుకు 1.90 డాలర్లు (దాదాపు రూ.135) లేదా అంతకంటే తక్కువ ఆదాయం) వారి సంఖ్య 190 కోట్ల నుంచి 73.5 కోట్లకు తగ్గింది. అంటే, 1990లో మొత్తం జనాభాలో 36 శాతం మంది పేదరికంలో ఉంటే, 2015 నాటికి అది 10 శాతానికి తగ్గింది. 2015 నాటికి అసమాన తల వల్ల వృద్ధిలో వెనకబాటు, దారిద్ర్య నిర్మూలనలో సాను కూలంగా పెరిగేటట్లు చేయడం తొలి లక్ష్యం, వయసు, లింగం వైకల్యం, జాతి, పుట్టుక, మతం, ఆర్థిక వంటి వైరు ద్యాలతో నిమిత్తం లేకుండా 2030 నాటికి ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఆదాయం కనీస అవస రానికి అనుగుణంగా ఉండాలనేది భావన.

## పడిపోయిన సగటు ఆదాయం

2012లో అంతర్జాతీయంగా 90 కోట్ల మంది రోజుకు 1.90 డాలర్ల కంటే తక్కువ కోట్లకు పడి పోయింది. ఈ గణాంకాలు ఎలా ఉన్నా, దుర్భర దారిద్యం ప్రపంచ మానవాళిని దారుణంగా వేధిస్తోంది. 'క్రెడిట్ న్యూస్' నివేదిక ప్రకారం కేవలం ఒక శాతం సంపన్నుల చేతిలో ప్రపంచం లోని సగానికిపైగా సంపద కేంద్రీకృతమై ఉంది. శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాల్లో మానవ మేధ గగన సీమలను చుంబిస్తున్నా సర్వకాల సర్వావస్థల్లో విస్తరిస్తున్న పేదరికానికి అడ్డుకట్ట వేయడంలో దారుణ వైఫల్యం వెక్కిరిస్తోంది. నేటికీ లక్షల మంది చిన్నారుల బాల్యం దోపిడీకి గురవుతోంది. పేదరికంలో మగ్గుతున్న చిన్నారులు తమ హక్కుల్ని, ఆరోగ్యాన్ని, పోషకాల్ని, విద్యావకాశాలను కోల్పోతున్నారు. ఇవాళ అంతర్జాతీయ దారిద్ర్య నిర్మూలన దినోత్సవం జరుపు కొంటున్నాం. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమి కొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్నారు. కానీ, ఆ లక్ష్యాలు సాకారమయ్యే అవకాశం కనుచూపు మేరలో కనిపించకపోవడమే బాధాకరం.

## మహిళల వాటా 24 శాతమే..

దేశాల మధ్య యుద్ధం కాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారత దేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించ గలదు. ఇక భారతీయ శ్రామికుల్లో 92 శాతం అసంఘటిత రంగాల్లోనే పని చేస్తున్నారు. వారికి వేతనాలు బహు తక్కువ. పింఛన్ల వంటి సామాజిక భద్రత భృతులేవీ లభించవు. పైగా పని పరిస్థితులు దుర్భరం. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారిపోతున్న దృష్ట్యా సంఘటిత రంగ కార్మికులు సరికొత్త ఉద్యోగాల్లో మహిళల వాటా సైతం పెరగాలి. ఇతర దేశాల్లో 50 నుంచి శాతం మంది మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారత దేశంలో వారి సంఖ్య కేవలం 24 శాతం. స్థూలంగా చూస్తే భారత్, చైనాలు రెండింటిలో అసమానత ఒకేరకంగా ఉన్నట్లు కనిపించినా భారతీయ పేదలు కనీస అవసరాలు కూడా తీరని దుస్థితిలో ఉన్నారు. విద్య, వైద్యం, ఇతర సేవలూ సరిగ్గా అందడం లేదు.

## ప్రభుత్వాలు ఇలా చేస్తే మేలు

స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా... ఏళ్లయినా రైతులకు ఇప్పటికీ గిట్టుబాటు ధరలను అందించ లేకపోవడం విచారకరం. అనావృష్టి పీడిత ప్రతి పౌరుడికి కొంత ఆదాయం అందించడానికి సార్వజన కనీస ఆదాయ పథకం పెట్టాలని ప్రపంచ మంతటా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఈ పథకాన్ని మొదట వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేయవచ్చు. దేశ జనాభాలో ఎనిమిది శాతంగా ఉన్న వృద్ధులకు దీనివల్ల ఎంతో ఊరట కలుగుతుంది. తరవాత మిగతా లబ్ధిదారులకు క్రమంగా ఈ పథకాన్ని వర్తింప జేయవచ్చు. అనారోగ్యం ఉపాధి కోల్పోవడం, పంట నష్టం వంటి అనూహ్య విపత్తులతో అతలా కుతలమయ్యే పేదలకు కనీసాదాయ పథకం ఎంతో కొంత ఆసరా ఇస్తుంది. అదే సమయంలో పేదలకు సరైన ఉపాధి కల్పించడం ఎంతో ముఖ్యం.

- రామ కిష్టయ్య సంగన భట్ల,
9440595494



## తెలంగాణలో స్కూల్ టైమింగ్స్ ఛేంజ్

**విశ్వంభర, హైదరాబాద్ :** వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చాయి. తెలంగాణలో వచ్చే నెల జూన్ 12న ప్రభుత్వ పాఠశాల లు తిరిగి తెరుచుకోనున్నాయి. వచ్చే విద్యాసంవత్సరానికి విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. స్కూల్ టైమింగ్స్ మార్చుతూ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకు ముందు స్కూల్స్ ఉదయం 9.30కి తెరుచుకుని 4.30 కి మూతపడేవి. కానీ.. కొత్తగా టైమింగ్స్ ప్రకారం ఉదయం 9 గంటలకే పాఠాశాలలు తెరచుకుని 4.45 వరకు మూతపడనున్నాయి. విద్యార్థులు 9.30కి స్కూలుకు వెళ్లడం వల్ల గవర్నమెంట్ స్కూల్స్‌పై తల్లిదండ్రులకు చులకన భావం ఏర్పడుతోందని పాఠశాల శాఖ అధికారులు భావిస్తున్నారు. దీంతో.. ప్రైవేట్ స్కూల్స్ కు ధీటుగా గవర్నమెంట్స్ స్కూల్స్ నడపాలని ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు.. వచ్చే అకాడమిక్ ఇయర్ క్యాలెండర్ కూడా విడుదల చేశారు. జూన్ 12 నుంచి స్కూళ్లు రీఓపెన్ చేయనున్నట్టు విద్యాశాఖ ప్రకటించింది. ఈ లోపు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనుంది. వచ్చే నెల ఒకటి నుంచి 11వ తేదీ వరకూ 11 రోజుల పాటు కార్యక్రమాన్ని జరపనున్నారు. ఇక ప్రతీ రోజూ స్టూడెంట్స్‌తో ఐదు నిమిషాలు యోగా, మెడిటేషన్ నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. దీంతో పాటు.. ప్రతీ నెల మూడో శనివారం నో బ్యాగ్ డే అమలు చేయనున్నారు. నెలకు ఒక నో బ్యాగ్ డే చొప్పున ఏడాదికి 10 రోజులు అమలు చేస్తారు.

## బుర్రకథకు అరుదైన గౌరవం

**టొరంటోలో లిఫ్ట్ ఆఫ్ ఫిలిం ఫెస్టివల్‌కు ఎంపిక**




**విశ్వంభర, హైదరాబాద్ :** తెలుగు జానపద కళారూపం బుర్రకథకు అరుదైన గౌరవం దక్కింది. చిల్కూరి బుర్రకథ బృందం ప్రదర్శించిన 'శాంసన్ అండ్ దెలీలా' అనే బుర్ర కథ టొరంటో లిఫ్ట్ ఆఫ్ ఫిలిం ఫెస్టివల్‌లో అధికారికంగా ఎంపికైంది. ఈ బుర్రకథను హైదరాబాద్‌కు చెందిన చిల్కూరి శ్యామ్ రావు, వసంతరావు, సుశీల్ రావు ముగ్గురు సోదరులు ప్రదర్శించారు. వీరుడైన శాంసన్ అందమైన దెలీలాతో ఎలా ప్రేమలో పడతాడనే బైబిల్ కథ ఆధారంగా శాంసన్ అండ్ దెలీలా బుర్ర కథను రూపొందించారు. అదేవిధంగా చిల్కూరి బుర్రకృథ బృందం 1970 చివర, 1980 తొలినాళ్లలో తమ ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించింది. అప్పటినుంచి హైదరాబాద్‌తో పాటు చాలా ప్రాంతాల్లో అనేక బుర్ర కథ ప్రదర్శనలను ఇచ్చింది. మరోవైపు ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించనున్న శాంసన్ అండ్ దెలీలా బుర్రకథను చిల్కూరి సుశీల్‌రావు స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. ఈ కథను ప్రధాన కళాకారుడు చిల్కూరి వసంతరావు అద్భుతంగా ప్రదర్శించారు. ప్రేమ, ద్రోహం అలాగే ఎదురించి పోరాడటం వంటి అంశాలను తన కథలో చక్కగా వివరించారు.

## ఘనంగా గొర్ల పోచమ్మ, చౌడమ్మ బోనాలు



**విశ్వంభర, ఆమనగల్లు మే 26 :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో గొర్ల పోచమ్మ సౌడమ్మ, బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. తలకొండపల్లి ప్రాంతం సుభిక్షంగా ఉండాలని అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు శ్రీనివాస్‌యాదవ్‌ని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య యాదవ్, శేఖర్, మల్లేష్, పాండు, మధు, యాదవ సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మికతతోనే ప్రపంచ శాంతి

- ఇందూరి శ్రీనివాస్
- ఆలయ నిర్మాణానికి రూ. 2,21,000 విరాళం

**విశ్వంభర, షాద్ నగర్ మే 26 :** ఆధ్యాత్మిక చింతనతోనే ప్రపంచశాంతి ముడిపడి ఉందని, అందుకోసం దేవాలయాల ఉపయోగపడుతాయని ఎంపీటీసీ సత్యమ్మ కుమారుడు ఇందూరి శ్రీనివాస్ అన్నారు. నియోజకవర్గంలోని కొత్తూరు మున్సిపాలిటీలో గ్రామ దేవతల ఆలయాల పునర్నిర్మాణానికి ఇందూరి శ్రీనివాస్ తన వంతు సాయంగా రూ 2,21,000 భారీ విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు విరాళం చెక్కును సుదర్శన్ గౌడ్, సదానందం గౌడ్ చేతుల మీదగా మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి మనిషిలో ఆధ్యాత్మిక భావన ఉండాలని అప్పుడే శాంతి వెల్లివిరుస్తుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సదానందం గౌడ్, కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, బ్యాగరి యాదయ్య, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, తుప్పర రమేష్, కరోళ్ళ లక్ష్మయ్య, వీరమోని శ్రీనివాస్ ముదిరాజ్, బండి కృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల బతుకులు ఎక్కడా ఉన్నా మారడం లేదు. ఓ వైపు అన్నల పోరాటం.. మరోవైపు పోలీసుల కవాత్తులతో అన్యంపుణ్యం ఎరుగని ఆదివాసీలు నలిగిపోతున్నారు. 'కరవమంటే కప్పకు కోపం.. వదలమంటే పాముకు కోపం..' చందంగా మారింది ట్రైబల్స్ జీవితం. ఈ క్రమంలో ఛత్తీస్ గఢ్ రాష్ట్రం నుంచి ఏపీలోని ఏలూరు జిల్లాలోని పలు మండలాలకు వలసలు వచ్చి జీవిస్తున్నారు. ఇక్కడికి వచ్చినా వారి జీవితాలు మారలేదు. అవే గుడిసెలు, అవే మురికినీరు. రోడ్లు, ఆస్పత్రులు, కనీస వసతులకు దూరంగానే బతుకులు వెళ్లదీస్తున్నారు. ఈ క్రమంలో గూడెలకు గూడెలు అనారోగ్యం పాలవుతున్నాయి. తాజాగా కుక్కునూర మండలంలో ఆదివాసీలు మంచంపట్టారు. - విశ్వంభర, కుక్కునూరు




# ఆదివాసీల అరణ్య రోదన

**అతిసారతో ఇద్దరు మృతి**
**కలుషిత నీరే దిక్కు**

### పదుల సంఖ్యలో మంచం పట్టిన ఆదివాసీలు

### కలెక్టర్ స్పందించినా తాత్కాలిక చర్యలే..



**కలుషిత నీరే అమృతం**

పది రోజుల క్రితం కురుములతోగు ఆదివాసీ గూడెంలో సుమారు 15 మంది అతిసార బారినపడ్డారు. వీరిలో రెండు రోజుల వ్యవధిలోనే వృద్ధురాలతో పాటు బాలుడు మృతి చెందారు. ఈ సంఘటనకు తాగునీరే ప్రధానకారణమని వైద్యులు చెబుతున్నారు. ఇక్కడ తాగునీటి వసతి లేకపోవడంతో సమీప ప్రాంతాల్లోని చెలిమలు, ఇంకుడు గుంతలు, వాగుల్లో దొరికే నీరే ఆధారం. ఇలా కలుషిత నీరు తాగడంతోనే అతిసార వ్యాధి సోకి ప్రమాదం సంభవించిందని అధికారులు మాట. ఇప్పటికీ ఆదివాసీలు వాంతులు, విరోచనాలతో మంచం పట్టారు. దీంతో అధికార యంత్రాంగం ఆదివాసీ గూడెల్లో ప్రత్యేక హెల్త్ క్యాంపులను నిర్వహిం చింది. మరోవైపు ఏలూరు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఐటీడీఏ పీవో సూర్య తేజ చొరవతో కురుములతోగులో ఓ చేతి పంపును ఏర్పాటు చేశారు.

**ఆర్టీసీ బస్సా..? అదేలా ఉంటుంది..?**

ఛత్తీస్ గఢ్ నుంచి వలస వచ్చిన ఆదివాసీ కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని 40 గుంపులుగా నివసిస్తున్నారు. వారు ఈ ప్రాంతాలకు వచ్చి ఏళ్లు గడుస్తున్నాయి. అయినా వారికి వసతులు కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నది నగ్న సత్యం. అడవుల్లో జీవించే వీరికి ఎలాంటి రవాణా సదుపాయలు లేవు. కనీసం రహదారులు కూడా లేకపోవడం శోచనీయం. పురిటి నొప్పులు వచ్చినా.. ప్రాణం పోయేలా ఉన్నా కాలినడకనే కిలోమీటర్ల కొద్ది నడిచి వెళ్లాలి. ఇప్పటికీ ఇక్కడ ఆదివాసీలకు ఆర్టీసీ బస్ ఎలా ఉంటుందో తెలియ దంటే అతిశయోక్తి కాదు. మరి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ఎవరికి అందుతున్నాయో పాలకులకే తెలియాలి. మరి తాజాగా ఏర్పడబోయే ప్రభుత్వమైనా ఆదివాసీల గోడు పట్టించుకుంటుందో.. లేదో చూడాలి.

## ఆమనగల్లును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి



**విశ్వంభర, ఆమనగల్లు మే 26 :** హైదరాబాదులో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ని ఆయన నివాసంలో ఆమన గల్లు ఆర్డీవో సాధన సమితి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమనగల్లు మున్సిపాలిటీ అన్ని విధాలుగా ఆర్డీఓ కేంద్రానికి సరైన ప్రాంతమని నాలుగు మండలాలకు కూడలైన ఆమనగల్ ప్రాంతాన్ని ఆర్డీవో కేంద్రంగా ప్రకటించడానికి మీ మద్దతు కావాలని కోరారు. త్వరలో కల్వకుర్తి శాసన సభ సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని మరియు వివిధ పార్టీల నాయకులను కలిసి ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకుపోయే ప్రయత్నం చేస్తామని ఆమనగల్ ఆర్డీఓ సాధన సమితి నాయకుడు పత్యానాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు వడ్డే వెంకటేష్, రమేష్ నాయక్, గణేష్, మహేందర్ నాయక్ పాల్గొన్నారు.

## హైదరాబాదులో ఏపీ ఉపాధ్యాయుడి మృతి

**మృతిపై పలు అనుమానాలు**

**విశ్వంభర, మియాపూర్ :** ఏపీకి చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు హైదరాబాదులో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఆ ఉపాధ్యాయుడిని రాయచోటికి చెందిన జయప్రకాశ్ గా గుర్తించారు. జయప్రకాశ్ మియాపూర్ లోని ఓయో లాడ్జిలో విగతజీవుడిగా కనిపించాడు. ఉపాధ్యాయుడు జయప్రకాశ్ విషం మాత్రలు మింగినట్టుగా లాడ్జి గదిలో ఆనవాళ్లు కనిపించాయి. ఘటన స్థలిని పరిశీలించిన పోలీసులు హత్యా? ఆత్మహత్యా? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.



## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

**పలు రైళ్ల నిలిపివేత**

**నల్లగొండ జిల్లా విష్ణుపురం వద్ద ఘటన**

**విశ్వంభర, నల్లగొండ బ్యూరో :** నల్లగొండ జిల్లాల్లో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. జిల్లాలోని దామరచర్ల మండలం విష్ణుపుంర వద్ద గుంటూరు నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్తున్న గూడ్స రైలు ఆదివారం పట్టాలు తప్పింది. గూడ్స్ రైలు పక్కకు ఒరిగిపోవడంతో రెండు బోగాలు పట్టాలు తప్పాయి. ఆ సమయంలో రైలు తక్కువ స్పీడ్‌లో ఉండడంతో డ్రైవర్ చాకచర్యంగా బ్రేకులు వేసి మిగతా బోగీలు పడిపోకుండా జాగ్రత్త పడ్డారు. దీంతో ఆ మార్గంలో వెళ్లే పలు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఆ మార్గంలో వెళ్లే శబరి ఎక్స్ ప్రెస్‌ను మిర్యాలగూడ వద్ద నిలిపివేశారు. జన్మభూమి ఎక్స్ ప్రెస్‌ను పల్నాడు జిల్లా పిడుగురాళ్ల వద్ద అధికారులు నిలిపివేశారు. సమాచారం తెలుసుకున్న రైల్వే అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరుపు తున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**విశ్వంభర, ఆమనగల్లు మే 26 :** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం సాలార్పూర్ గ్రామానికి చెందిన నేనావత్ జేమ్లా శనివారం మరణించారు. గ్రామస్తుల నుంచి విషయం తెలుసుకున్న కడ్తాల్ జడ్పీటీసీ జర్పుల దశరథ నాయక్ ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భం గా జడ్పీటీసీ బాధిత కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానన్నారు. రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నుంచి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.5000 అందించారు. అదేవిధంగా సాలార్పూర్ ఎంపీటీసీ ప్రియా రమేష్ రూ.3000 వ్యక్తిగతంగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు నాయక్, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, శంకర్, జగన్, రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

**విశ్వంభర, నార్కెట్‌పల్లి మే 26 :** నకిరేకల్ నియోజకవర్గం నార్కెట్‌పల్లి మండల కేంద్రంలో ఆదివారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కల్యాణం మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం హజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నార్కెట్పల్లి మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్, పలువురు విశ్వకర్మ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## పిడుగు పడి ఆవు మృతి

**విశ్వంభర, పరిగి మే 26 :** పిడుగుపాటుకు ఆవు మృతి చెందిన సంఘటన ఆదివారం పరిగి మండల పరిధిలోని రూప్ సింగ్ తండాలో చోటుచేసుకుంది. బాధిత రైతు రాములు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. పరిగి మండల పరిధిలోని రూప్ సింగ్ తండాలో పొలంలో ఉన్న ఆవు దగ్గరలోపై పిడుగు పడడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందిందని బాధితుడు వాపోయాలు. రోజు పాలు అమ్ముకొని ఉపాధి పొందే వాడినని, ఆవు విలువ రూ. 80,000 నష్టం జరిగిందని కన్నీటిపర్యంతమయ్యాడు. సంబంధిత అధికారులు స్పందించి తనను ఆదుకోవాలని బాధిత రైతు విలపించాడు.

# తుపానుగా మారిన రెమాల్..

- తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు
- గంటకు 110-120 కిలోమీటర్ల వేగంతో గాలులు
- అప్రమత్తం చేసిన వాతావరణ శాఖ



**విశ్వంభర, విశాఖపట్నం :** తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన రెమాల్ తుపాన్ మరింత బలపడింది. ఆదివారం ఉదయం తీవ్ర తుపాన్‌గా మారి గంటకు 12కిలోమీటర్ల వేగంతో ఉత్తర దిశగా కదులుతోంది. ఆదివారం అర్ధరాత్రి సాగర్ ద్వీపం, ఖేపుపరా మధ్య బంగ్లాదేశ్‌ను ఆనుకుని ఉన్న పశ్చిమ బెంగాల్ తీరం వద్ద తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. మంగళవారం వరకు ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అయితే తెలంగాణపై ఈ తుపాను ప్రభావం లేకపోయినప్పటికీ రాజస్థాన్, విదర్భ, తెలంగాణ మీదుగా బంగాళాఖాతం వరకు విస్తరించిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని పేర్కొన్నారు. మత్స్యకారులు సోమవారం వరకు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. తీరం దాటే సమయంలో 110-120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. తుపాను కారణంగా ఏపీ, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, త్రిపుర, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, అసోం, మేఘాలయ, అండమాన్ నికోబర్ దీవుల ప్రభుత్వాలను అప్రమత్తం చేశారు.

## నేడు కొత్తూరులో విద్యుత్ సరఫరాలో అంతరాయం


### ఎలక్ట్రిసిటీ ఏఈ సాయి కృష్ణ



**విశ్వంభర, షాద్‌నగర్ మే 26 :** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.గంట వరకు ఎస్సీ కాలనీ, కుమ్మరిగూడ, స్టేషన్ తిమ్మాపూర్, ఫాతిమాపూర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సాయి కృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ ఫీడర్ పరిధిలోని లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, లూజు లైన్లను సరి చేయడం వంటి పునరుద్ధరణ పనులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. దయచేసి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## భారత రాజ్యాంగాన్ని బీజేపీ ఎప్పటికీ మార్చదు

### రాజ్ నాథ్ సింగ్ క్లారిటీ



**విశ్వంభర, ఢిల్లీ :** భారత రాజ్యాంగాన్ని బీజేపీ ఎప్పటికీ మార్చదని, రిజర్వేషన్లను తొలగించదని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఒక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీలు బీజేపీ రిజర్వేషన్లను తొలగించడానికి ప్రయత్నాలు చేస్తుందని, రాజ్యాంగ ప్రవేశికను కాషాయ పార్టీ మార్చాలని చూస్తుందని ఇటీవల ఆరోపిస్తుండగా, దానికి సమాధానంగా రాజ్‌నాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరా గాంధీ 1976లో, భారత రాజ్యాంగ పీఠికలో మార్పులు చేశారని, కానీ ఇప్పుడు అనవసరంగా బీజేపీని లక్ష్యంగా చేసుకుని ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అబద్దాలు చెబుతున్నారని అన్నారు. అవసరమైనప్పుడు రాజ్యాంగాన్ని సవరణలు చేయచ్చు. కాంగ్రెస్, ఇతర రాజకీయ పార్టీలు దీన్ని ఇలా చాలా సార్లు చేశారు. కానీ పీఠికలో మార్పులు చేసే ప్రసక్తి లేదు. కాంగ్రెస్ మాత్రం మార్పులు చేసి ఇప్పుడు మాపై నిందలు వేయడానికి ప్రయత్నిస్తుంది, బీజేపీ దాని గురించి ఆలోచించడం లేదని మంత్రి తెలిపారు. బీజేపీ అధికారంలో ఉంటే రాజ్యాంగాన్ని చింపి, పారేస్తుందని, పీఠిక నుంచి లౌకిక వాదం అనే పదాన్ని తొలగిస్తారని కాంగ్రెస్ నేత వ్యాఖ్యల నేపథ్యంలో రాజ్ నాథ్ సింగ్ ఈ విధంగా వివరించారు.

## కరీంనగర్‌లో కత్తి తిప్పిన వ్యక్తిని గుర్తించిన పోలీసులు



**విశ్వంభర, కరీంనగర్ :** కరీంనగర్‌లో శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. హనుమాన్ శోభాయాత్రలో అగంతకుడు సృష్టించిన గొడవ, లాఠీచార్జ్ చేయడంతో పోలీసుల తీరును నిరసిస్తూ హనుమాన్ దీక్ష స్వాములు, బీజేపీ కార్యకర్తలు ఆందోళనకు దిగగా ఘర్షణ వాతావరణం ఏర్పడింది. దీంతో పోలీసులు హనుమాన్ దీక్ష స్వాములతో పాటు బీజేపీ కార్యకర్తలను అరెస్టు చేశారు. అర్ధరాత్రి వరకు ఆందోళన కొనసాగింది. అయితే హనుమాన్ శోభాయాత్రలో కత్తి తిప్పిన వ్యక్తి బీజేపీ కార్యకర్తేనని సమాచారం. అతడు శోభాయాత్రలో కత్తి తిప్పగా వేరే మతానికి చెందిన వ్యక్తిగా భావించి హనుమా న్ భక్తులు దాడి చేసినట్లు తెలుస్తోంది. పోలీ సుల అదుపులో ఉన్న జయదేవ్ స్థానిక బీజేపీ కార్యకర్త అని, బీజేపీ నాయకుడు బాస సత్యనారాయణకు అనుచరుడని పోలీసులు తేల్చారు. ఇదిలా ఉండగా, హనుమాన్ భక్తుల, బీజేపీ కార్యకర్తల పట్ల పోలీసుల తీరుపై బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి హుటాహుటిన కరీంనగర్‌కు బయలుదేరిన బండి సంజయ్ బీజేపీ కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అసలేం జరిగిందో తెలుసుకుని డీజీపీతో ఫోన్ మాట్లాడినట్లు తెలుస్తోంది.



## పపువా న్యూగినియాలో 670 దాటిన మృతుల సంఖ్య

**న్యూగినియా :** పసిఫిక్ ద్వీప దేశమైన పపువా న్యూగినియాలోని ఓ గ్రామంలో కొండచరియలు విరిగిపడి భారీ ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మృతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఇప్పటి వరకు 670 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ సంస్థ అంచనా వేసింది. శుక్రవారం జరిగిన ఈ ప్రమాదంలో 150కి పైగా ఇళ్లు ధ్వంసమయ్యాయని యూఎన్ మైగ్రేషన్ ఏజెన్సీ మిషన్ చీఫ్ సెర్హాన్ అక్టోప్రాక్ తెలిపారు. అంతకుముందు అక్కడి స్థానిక అధికారులు 100 మందికి పైగా చనిపోయారని వెల్లడించారు. అయితే, తాజాగా మృతుల సంఖ్య 670 దాటి ఉంటుందని అధికారులు చెప్పడం విచారం కలిగిస్తోంది. మరోవైపు ఆదివారం నాటికి కేవలం ఐదు మృతదేహాలు, ఆరో మృతదేహానికి సంబంధించిన ఓ కాలును మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇంకా అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఈ ప్రమాదం నుంచి బయటపడ్డ బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు అక్టోప్రాక్ తెలిపారు.



## ఛత్తీస్‌ఘడ్‌లో బంద్ నేపథ్యంలో మావోయిస్టుల దుశ్చర్య

- రహదారికి అడ్డంగా చెట్లు
- మందుపాతర పేలి ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు

**విశ్వంభర, చర్ల :** మావోయిస్టు బంద్ నేపథ్యంలో చర్ల మండలంలో పలు దుశ్చర్యలకు పాల్పడ్డారు. చెట్లను నరికి రోడ్డుపై వేసి బంద్ పాటించాలని పిలుపునిచ్చారు. బూటకపు ఎన్‌కౌంటర్ లను నిరసిస్తూ ఆదివారం బంద్ కు పిలుపునిచ్చిన మావోయిస్టులు శనివారం రాత్రి చర్ల మండలం పూసుగుప్ప వద్దిపేట మధ్యలో రొటెంత వాగు వద్ద చెట్లు నరికి వంతెనకు ఇరువైపులా పడేసారు. బంద్‌ను విజయవంతం చేయాలని దక్షిణ సబ్ జోనల్ కమిటీ పేరిట కరపత్రాలు వేశారు. అ లాగే ఛత్తీస్ ఘడ్ సుకుమా జిల్లా భీమాపురంలో ఒక ఇంటిలో పోలీసుల కోసం దాచిన మందుపాతర పేలి ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.

## టాలీవుడ్ హీరో వేణు తొట్టెంపుడిపై కేసు నమోదు

**విశ్వంభర, బంజారాహిల్స్ :** టాలీవుడ్ నటుడు వేణుపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సినీ నటుడు తొట్టెంపూడి వేణు మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు కుటుంబ సభ్యులు ప్రోగ్రెసివ్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థను నిర్వహిస్తున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకు సం బంధించిన ఓ పనిని తెహ్రీ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీహెచ్‌సీ) ద్వారా ప్రోగ్రెసివ్ కన్స్ట్రక్షన్ సంస్థ ప్రాజెక్ట్‌ను దక్కించుకొంది. ఈ పనిని బంజారాహిల్స్ లోని రిత్విక్ ప్రాజెక్ట్స్ సంస్థ, స్వాతి కన్స్ట్రక్షన్స్ సంస్థలు ప్రోగ్రెసివ్ కన్‌స్ట్రక్షన్ సంస్థ నుంచి సబ్ కాంట్రాక్ట్ ఇచ్చారు. ఈ ప్రొజెట్ సంబంధించి స్వాతి కన్‌స్ట్రక్షన్ మధ్యలోనే ఆ పని నుంచి తప్పుకోగా రిత్విక్ ప్రాజెక్ట్స్ 2002లో పనులు మొదలు పెట్టింది. 450 కోట్లను టీహెచ్‌సీ అందించగా ప్రోగ్రెసివ్ కన్‌స్ట్రక్షన్‌కి, తెహ్రీ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు మధ్య ఏర్పడిన వివాదం నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఆ తర్వాత మిగిలిన పనులకు 1,010 కోట్ల రూపాయలు విడు దల కాగా డబ్బు తెహ్రీ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో జమ చేసిం ది. ఒప్పందం ప్రకారం వాటాలు తీసుకోవాల్సి ఉండగా సినీ నటుడు తొట్టంపూడి వేణు, ప్రోగ్రెసివ్ కన్స్ట్రక్షన్ సంస్థ ప్రతినిధి, మాజీ ఎంపీ కావూరి సాంబశివరావు కుమారుడు కావూరి భాస్కర్‌రావు, మరో ప్రతినిధి, కావూరి భాస్కరరావు తల్లి, పీసీఎల్ సంస్థ డైరక్టర్ కె. హేమలత, సోదరి శ్రీవాణిలతో పాటు సంస్థ మేనేజింగ్ డైరక్టర్ ప్రవీణ్ పాతూరిలు రిత్విక్ ప్రాజెక్ట్స్ చేసుకున్న ఒప్పంద హక్కులను రద్దు చేశారు. దీంతో వారు ఉద్దేశపూర్వకం గా మోసం చేసి మొత్తం డబ్బు తీసుకోవాలని ప్రయత్నిస్తున్న ప్రోగ్రెసివ్ కన్స్ట్రక్షన్ సంస్థ ప్రతినిధులపై రిత్విక్ ప్రాజెక్ట్స్ ఉపాధ్యక్షుడు రవికృష్ణ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసా డు. దీంతో మొత్తం ఐదుగురిపై 406, 420, 506 సెక్షన్ల కింద రెడ్ విత్ 34 కింద కేసులను నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





– మాధవశేషు స్వామి, వాస్తు, జ్యోతిష్యం పురోహిత్, సెల్: 9059308808

## రాశి ఫలాలు

**26-05-2024 నుండి 01-06-2024 వరకు**

**మేష రాశి :** సామాన్యంగా ఉన్నది. ఆలోచనలు లేక కొంత అనిశ్చితిని కలిగి ఉంటారు. నిలకడలేని తనము ఎక్కువగా ఉండును. కుటుంబ ఆర్థిక విషయాలు చికాకు కల్గించును. నిదానంగా శుభంగా పూర్తి అగును. నిద్రలేమి అధికమగును.

**వృషభ రాశి :** వ్యాపారాభివృద్ధి కల్గును. శరీరం అలసటగా ఉండును. కుటుంబ విషయాలలో ఆర్థికంగా అలోచించి ముందుకు సాగుతారు. పుత్రా సంతానం అభివృద్ధి ఎక్కువగా ఉండును. ఈ వారం ఇతరులకు డబ్బు ఇవ్వరాదు. ఇచ్చినచో తిరిగిరావు.

**మిథున :** సానుకూలంగా ఉన్నది. కొత్త వ్యాపారం ప్రారంభానికి ఆలోచిస్తారు. భార్య ఆరోగ్యం మెరుగుపడును. ఆకస్మిక ప్రయాణం చేయుదురు. దాచిన విలువైన కాగితాలు, డబ్బులు మరచిపోగలరు. బంధు వర్గం వారితో జాగ్రత్త అవసరం. విరోధాలు ఉండును.

**కర్కాటక :** విశేష యోగవంతంగా ఉంది. తలచిన వెంటనే పనులు పూర్తగును. విదేశీ ప్రయాణాలు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి యోగవంతంగా ఉండును. స్వంత ఆలోచనతో వ్యాపారం చేయుట మంచిది. శుభ వార్తలు వింటారు.

**సింహరాశి :** సామాన్యంగా ఉన్నదని చెప్పొచు. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. భార్య వలన మాట పట్టింపులు ఏర్పడును. అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడిననూ వారం చివరిలో శుభం కల్గును.

**కన్యారాశి :** అనుకూలంగా ఉన్నది. నూతన ప్రయత్నాలు ఫలించును. నిరుద్యోగులకు ఉద్యోగం ప్రాప్తించును. పుత్ర సంతానంతో ఆనందంగా కాలక్షేపం చేస్తారు. డబ్బు ఖర్చు అధికంగా ఉండును.

**తులరాశి :** ఏ విషయం ఎలా ఉన్ననూ ఆరోగ్య విషయంలో తగిన శ్రద్ధ అవసరం. శారీరకంగా ఎక్కువ కష్టాన్ని కలిగి ఉందురు. సంతానం ద్వారా ధన నష్టం కల్గును. ఆర్థిక పరిస్థితి సామాన్యంగా ఉండును.

**వృశ్చికరాశి :** సామాన్యంగా ఉన్ననూ, అనుకున్న కోర్కెలు నెరవేరును. కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడి సంతోషంగా ఉంటారు. కీర్తి ప్రతిష్ఠలు మేరుగుపడును. శారీరక శ్రమ అధికం కావటం వల్ల శిరో బాధలు ఏర్పడును.

**ధనుస్సురాశి :** గడ్డుకాలంగా ఉన్నది. కోరుకున్న పనులు అవ్వక తీవ్ర నిరాశతో ఉంటారు. ఏ పని చేసిననూ ఒకటికి మూడు సార్లు తిరగవలసి వస్తుంది. వాహనం నడపడంలో జాగ్రత్త అవసరం.

**మకరరాశి :** శ్రమకు తగిన ఫలితాన్ని సాధిస్తారు. స్నేహితులతో విరోధాలు, అకాల భోజనం, సోదర విరోధం, మాట విలువ తగ్గును. ఆర్థిక విషయాలు చికాకు కలిగిస్తాయి. కోర్టు వివాదం ఒక కొలిక్కి వస్తుంది.

**కుంభరాశి :** రాజయోగంగా ఉన్నది. వ్యాపారాభివృద్ధి చెందుతారు. చేసే కృషి ఫలిస్తుంది. ఆర్థిక విషయల్లో జాగ్రత్త అవసరం. కొంత చికాకుగా ఉన్ననూ వారం చివరి వరకు అన్ని పనులు పూర్తి అగును. సోదర, బంధు వర్గం వారికి విశేష సహకారం అందించగలరు.

**మీనరాశి :** విశేషంగా ఉన్నదని చెప్పొచ్చు. కార్య దీక్షతో అన్ని పనులు పూర్తి చేస్తారు. ద్రవ్యం నిల్వ చేస్తారు. స్నేహితులతో విహారయాత్రలు చేయుదురు. ఆర్థిక విషయాలలో సంతోషంగా ఉంటారు.

# 'పది' విద్యార్థులకు ప్రోత్సాహకాలు



**విశ్వంభర, హైదరాబాద్ మే 26:** శిల్ప ఆర్ట్ క్రియేషన్స్ మరియు కాపర్తి క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తపేటలోని శ్వేతగార్డెన్స్ లో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థుల కు ప్రోత్సాహకంగా నగదు బహుమతి అందజేయ డం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బుగ్గారపు దయానంద్ ఎమ్మెల్సీ మరియు గౌరవ అతిథులుగా ఉప్పల శ్రీనివాస్ గుప్త, కాంగ్రెస్ నాయకులు గుండా మల్లయ్య, దిల్ సుఖ్ నగర్ సాయిబాబా టెంపుల్ చైర్మన్, బీజేపీ నాయ కులు మొగుళ్ల పల్లి ఉపేందర్ గుప్త, బచ్చు గంగాదర్, గడ్డిఅన్నారం వైశ్య సంఘం అధ్యక్షులు ఎంఎల్ఆర్ గుప్త, ఎల్వీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుగ్గార పు దయానంద్ మాట్లాడుతూ శిల్ప ఆర్ట్ క్రియే షన్స్ అధినేత కాపర్తి ప్రకాష్ దాదాపుగా 40 సం వత్సరాల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేప డుతున్నారు. ఈ రోజు 10 మందికి ఒక్కొక్కరికి రూ.3000 నగదు బహుమతి ఇవ్వడం జరిగింది. ఇలాంటి మరెన్నో సేవాకార్యక్ర మాలు కొనసాగించాలని ఆయన కోరారు.



## కొమురం భీం విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క

**విశ్వంభర, బెజ్జూర్ :** నిజాం ప్రభుత్వానికి వ్యతిరే కంగా గొరిల్లా పోరాటం చేసిన గొప్ప యోధు డు కొమరం భీమ్ అని ఆదిలాబాద్ పార్లమెం ట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లి గ్రామంలో ఆదివారం కొమురం భీం విగ్రహాన్ని సుగుణ క్క, భుజంగరావు దంపతులు ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి సుగుణక్క మాట్లాడుతూ.. అడవిని జీవనో పాధిగా చేసుకొన్న కొమరం భీమ్ నిజాంను ఎదురించాడని తెలిపారు. నిజాం సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాటం చేశా డని, పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఉద్యమించాడని.. జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో ఉద్యమించి వీరమ-రణం పొందాడని కొనియాడారు. కొమరం భీమ్ ఆదివాసి ఆత్మగౌరవ ప్రతీక అని తెలిపా రు. ఆదివాసీల క్షేమం కోసం చివరి వరకు పోరాడిని గొప్ప యోధుడని ప్రశంసించారు. ఆయన ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఆదివాసీ గిరిజను లకు రాబోవు రోజుల్లో పోడు భూములకు పట్టాలు ఇస్తామని తెలిపారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన సుగుణక్కకు ఆదివాసి సాంప్రదాయం ప్రకారం చిన్నారులు ముత్యాలు చేస్తూ స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కుము రం భీం మనవడు సోనేరావు,ఆదివాసి సీనియ ర్ నాయకులు కుమురం మాంతయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడాం గణపతి , గ్రామ పెద్దలు సోయం మనోహర్, గావుడే పురుషో త్తం, సోయం సంతోష్, సీనియర్ నాయకులు బోర్కుటే విట్టల్, ఉప సర్పంచ్ బందు, ఎంపీటీ సీ సుమన్ బాయి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**విశ్వంభర, చౌడాపూర్ మే 26 :** మండల పరిధిలోని మరికల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 1989-90 బ్యాచ్ ప్రభు త్వ పాఠశాల విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. చదువు చెప్పిన అప్పటి గురువులను విద్యార్థు లు పూజించి ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఒకరినొ కరు కలుసుకుని తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకు న్నారు. ఉపాధ్యాయులు నారాయణ, నాగోజి మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉ పాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచిన ప్రతీ విద్యార్థి ఉత్తమ జీవితా న్ని గడుపుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల ప్రేమకు ఉ పాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, వారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం చేసి రాగి తీగల చోరీ

**విశ్వంభర, లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని పంచ గుడి ఎత్తిపోతల పథకానికి చెందిన విద్యుత్ సబ్ స్టేషన్‌లోని రెండు ట్రాన్స్ఫార్మర్లు గుర్తుతెలి యని దుండగులు శనివారం రాత్రి ధ్వంసం చేసి వాటిలోని రాగి తీగలను చోరీ చేశారు. చోరీకి గురైన రాగి తీగలు, ఇతర వస్తువుల విలువ దాదాపు రూపాయలు 14 లక్షల వరకు ఉంటుం దని సమాచారం. దీంతో ఎత్తిపోతల పథకానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఆదివారం ఉ దయం గమనించిన ఎత్తిపోతల పథకం కమిటీ సభ్యులు లోకేశ్వరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి విద్యుత్ శాఖ ఏఈకి సమాచారం ఇచ్చారు. గతం లో కూడా ఇదే తరహాలో కనకాపూర్ ఎత్తిపోతల పథకానికి చెందిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ధ్వం సం చేసి రాగి తీగలను చోరీ చేశారు. కాగా రైతు లు డబ్బులను జమ చేసి మరమ్మతులు చేయిం చుకున్నారు. కానీ నిందితులు ఇంతవరకు పట్టుబ డలేదు. దుండగులు పక్కా ప్రణాళికతో గోదావరి పరివాహక ప్రాంతంలోని ట్రాన్స్ఫార్మర్లను మాత్ర మే ధ్వంసం చేస్తూ చోరీలకు పాల్పడుతున్నారు.



## ఇంటర్మీడియట్ 1997-99 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

**విశ్వంభర, నకిరేకల్ మే 26 :** నకిరేకల్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ 1997-99 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సంద ర్భంగా స్నేహితులందరూ తమ తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ముఖ్యఅతిథులుగా విచ్చేసిన అధ్యాపకులను విద్యార్థులు శాలువాలు, మెమంటోలతో ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో అధ్యాపకులు గూడూరు సుధాకర్ రెడ్డి, రఘుపతిరెడ్డి, జానయ్య, భరణి కుమార్, శ్రీనివాస్, రాములు, కృష్ణ, పద్మాచారి, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.



## ఐఐఎంలో ప్రతిభ చాటిన విద్యార్థినికి సత్కారం

**విశ్వంభర, బీబీనగర్ మే 26 :** ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఉ త్తరాఖండ్) లో ఎంబీఏలో సీట్ సాధించిన సుంకనపల్లి గ్రామస్తుడు యాకారి యాదయ్య సార్ కుమార్తె యాకారి భావనకి ఆదివారం జనతా ఆర్గనైజేషన్ తరపున సభ్యులు చిరు సత్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భావనను ఆదర్శంగా తీసుకొనీ యువత చదువుపై ఆసక్తి పెంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. భావనకి క్యాట్ ఎగ్జామ్ 2023లో 78.8% పర్సంటేజ్ స్కోర్ చేశి ఐఏఎంలో సీట్ సాధించింది. ఈ కార్యక్రమంలో జనతా ఆర్గనైజేషన్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ అన్నబోయిన సూర్య తేజ, జనత వ్యవస్థాపకుడు నమ్ముల లోకేష్, జనతా సభ్యులు నమ్ముల నవీన్, మలిగే సందీప్, అంతటి సుమంత్ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్యవైశ్య సంఘం ఆర్థిక సాయం

**విశ్వంభర, పరిగి మే 26 :** మండల పరిధిలోని యాబాజిగూడకు చెందిన కొమ్ము శశికళ నారా యణ ఇంట్లో గత కొన్ని రోజుల క్రితం షార్ట్ సర్కిట్‌తో మంటలు చిలరేగి విలువైన వస్తువు లు, సమాగ్రి బూడిదయ్యాయి. బాధితులు ఆర్థిక సహాయం కొరకు పరిగి ఆర్యవైశ్య సంఘాన్ని కోరారు. ఆర్యవైశ్య సంఘం పరిగి అధ్యక్షుడు పోలిశెట్టి మధుసూదన్ గుప్త ఆధ్వర్యంలో ఒక్క లక్ష 11 వేల రూపాయలు విరాళాలు సేకరిం చి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శశికళ నారాయణకు ఆర్థిక సాయం అందజే శారు. బాధిత కుటుంబానికి విరాళాల రూపం లో ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్కరికీ ఆర్యవైశ్య సంఘం తరపున పోలిశెట్టి మధు-సూదన్ గుప్త ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు రాజు, శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఉప ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు

### ఎస్పీ చందనా దీప్తి



**విశ్వంభర, నల్లగొండ మే 26 :** నేడు నిర్వహించనున్న పట్టాభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని రకాల భద్రతా చర్యలను పూర్తి చేసినట్లు ఎస్పీ చందన దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు జిల్లా వ్యాప్తంగా సజావుగా నిర్వహించడానికి ఎస్పి పర్యవేక్షణలో ఒక అడిషనల్ ఎస్పీ, 5 గురు డీఎస్పీలు, 22 మంది సీఐలు, 64 మంది ఎస్.ఐ లతోపాటు మొత్తం1100 మంది సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టిన ట్లు పేర్కొన్నారు. నేడు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 97 పోలింగ్ కేంద్రాల్లో జరగబోయే ఓటింగ్ లో పట్టభద్రుల నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదని, ప్రజలంతా ఈ విషయాన్ని గమనించాలని సూచిం చారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చర్యలను అతిక్రమిస్తే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కావున పోలింగ్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## మురుగుతో ముక్కుపుటాలదిరేన్..

### పట్టించుకోని అధికారులు

**విశ్వంభర, నార్కట్పల్లి మే 26 :** మండల కేంద్రంలోని 5వ వార్డులో మాజీ వార్డు సభ్యుడు ఎండీ అజీజ్ ఇంటి ఎదుట గత కొన్ని రోజులుగా మురుగు పారుతుంది. కాలనీవాసులు గ్రామపంచాయతీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. దీంతో రోడ్డు మీద మురుగు ఏర్పడి ముక్కుపుటాలు అదురుతున్నాయి, దోమలు వృద్ధి చెందుతు న్నాయి. రోడ్డుపైన నడవడానికి కూడా ఇబ్బందిగా మారింది. ఒక వార్డు సభ్యుడి ఇంటి ముందే ఇలా ఉంటే మిగతా సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా త్వరగా దీనిని పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



## టీజేయూ మండలాధ్యక్షుడిగా నాగరాజు

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) మే 26 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మండలాధ్య క్షుడిగా గడ్డం నాగరాజును ఆదివారం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానుర్ బాబా ఆధ్వర్యంలో ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా నియామకమైన మండల కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో గౌరవ అధ్యక్షుడిగా నోముల రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా షేక్ అజీజ్, కార్య దర్శిగా మేడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మల్లేష్, సహాయ కార్యదర్శిగా పానుగంటి బాల గంగాధర్, కోశాధికారిగా కట్టేకోలా రమేష్, కార్య వర్గ సభ్యులుగా సురేష్, శివను ఎన్నుకున్నారు.



## ఈదురు గాలులతో భారీ వర్షం

**విశ్వంభర, ఘట్కేసర్ మేడిపల్లి మే 26 :** ఘట్కేసర్ మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం ఆదివారం కురిసింది. ఘట్కేసర్ నుంచి వెళ్లే దారిలో చెట్లు విరిగిపడ్డాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న డీఆర్ఎఫ్ బృందాలు అక్కడికి చేరుకొన్నాయి. పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి కరెంట్ తీగలపై పడటంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. మేడిపల్లి పీర్జాదిగూడలో పిడుగుపాటు ఘటనలు స్థానికులను భయభ్రాంతులకు గురిచేశాయి. పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి పర్వతాపూర్ సీపీఆర్ఐ రోడ్లోని ఓ తాటి చెట్టు మీద పిడుగుపడి మంటలు చెలరేగాయి.



## కమల్ హాసన్, కీర్తిసురేశ్‌లకు

# ప్రతిష్ఠాత్మక అవార్డులు

**విశ్వంభర, సినిమా :** 'ఒసాకా తమిళ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్' విజేతల జాబితాను ప్రకటించారు. 2022లో విడుదలై.. మెప్పించిన సినిమాలకు సంబంధించిన వివరాలను ఆదివారం ఆ సంస్థ వెల్లడించిం ది. 'విక్రమ్' ఉత్తమ చిత్రంగా నిలిచింది. అందులో ప్రధాన పాత్ర పోషించిన కమల్ హాసన్ ఉత్తమ నటుడిగా నిలిచారు. 'సాయి కాయిదం' చిత్రానికిగా నూ కీర్తి సురేశ్ ఉత్తమ నటిగా ఎంపికైంది. జపాన్‌లోని ఒసాకా నగరం ఈ అవార్డుల వేడుకకు వేదికగా మారింది. ఈ ఈవెంట్ కోలీవుడ్, జపాన్ చిత్ర పరిశ్రమల మధ్య వారధిగా నిలుస్తోంది. అదేవిధంగా బెస్ట్ డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీలో రవివర్మన్ (పొన్నియిన్ సెల్వన్ 1), బెస్ట్ స్క్రీన్‌ప్లే రైటర్స్‌గా రత్నకుమార్, లోకేశ్ కనగరాజు(విక్రమ్), బెస్ట్ కొరియోగ్రాఫర్‌కు గాను జానీ మాస్టర్(అరబిక్ కుతు పాట) బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్‌గా ఫహాద్ ఫాజిల్ (విక్రమ్), బెస్ట్ సపోర్టింగ్ యాక్ట్రెస్‌గా ఐశ్వర్యారాయ్(పొన్నియిన్ సెల్వన్ 1), బెస్ట్ విలన్‌గా విజయ్ సేతుపతి(విక్రమ్) నిలిచారు. అదేవిధంగా ఉత్తమ దర్శకుడిగా మణిరత్నం(పొన్నియిన్ సెల్వన్ 1 చిత్రం), ఉత్తమ సంగీత దర్శకుడిగా అనిరుధ్ (విక్రమ్ సినిమా) ఎంపికయ్యారు. అత్యధికంగా 'విక్రమ్' 8 విభాగాల్లో, 'పొన్నియిన్ సెల్వన్ 1' 7 విభాగాల్లో అవార్డులు దక్కించుకున్నాయి. బెస్ట్ ఎంటర్‌టైనర్‌గా 'లవ్ టుడే' సత్తా చాటింది.

## రేవ్‌పార్టీ నా విషయంలో నిరుత్సాహపడ్డారేమో: నవదీప్



**విశ్వంభర, సినిమా :** ఇటీవల బెంగళూరు రేవ్ పార్టీకి తాను వెళ్లినట్లు రూమర్స్ రాకపోవడంతో చాలామంది నిరుత్సాహపడి ఉంటారని నటుడు నవదీప్ అన్నాడు. 'ఏంటన్నా.. ఈసారి నువ్వు ఫేక్ న్యూస్‌లో కనిపించడంలేదు' అంటూ సోషల్ మీడియా వేదికగా పలువురు అభిమానులు అడిగారని తెలిపాడు. తన కొత్త సినిమా 'లవ్ మౌళి' ప్రచారంలో భాగంగా పాల్గొన్న ప్రెస్‌మీట్‌లో రేవ్ పార్టీ గురించి ప్రశ్నకు నవదీప్ స్పందించాడు. అదేవిధంగా కొవిడ్ టైమ్‌లో ప్రేక్షకులకు 'ఓటీటీ' బాగా దగ్గరైందని నవదీప్ తెలిపాడు. ఇంట్లో కూర్చొనే అన్ని భాషల చిత్రాలను చూస్తున్నారని అన్నాడు. విజువల్ ఫీస్ట్ అనిపించే అగ్ర హీరోల సినిమాలు చూసేందుకు తప్ప థియేటర్లకు వెళ్లే పరిస్థితి లేదన్నాడు. థియేటర్లలో విడుదలైన రెండు, మూడు వారాలకే సినిమాలు ఓటీటీలోకి వచ్చేస్తాయని ఆడియన్స్ భావిస్తున్నారని చెప్పుకొచ్చాడు. అయితే, తన చిత్రం విషయానికొస్తే.. దాని నిర్మాణం ఎలా జరిగిందన్న దానిపై ఓ సినిమా తీయొచ్చని తెలిపాడు. చిత్రీకరణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నామని పేర్కొన్నాడు. మరోవైపు 'చిత్ర పరిశ్రమకు సంబంధించి ఏదైనా అంశం సంచలనంగా మారితే.. మీపై ఆరోపణలు వచ్చేవి. ఈసారి రాలేదు' అంటూ ఓ విలేకరి ప్రశ్నించగా.. మంచే జరిగిందని, ఈ ఒక్కసారి వదిలేశారని నవ్వుతూ చెప్పాడు. రేవ్ పార్టీ అంటే.. రేయి, పగలు జరిగేదని ఓ ప్రశ్నకు సమాధానంగా తెలిపాడు. ఆ పార్టీ ఒక్కో దేశంలో ఒక్కోలా ఉంటుందని వివరించాడు.

## జూనియర్ ఎన్టీఆర్ నాకు మంచి ఫ్రెండ్ : విరాట్ కోహ్లీ



**విశ్వంభర, స్పోర్ట్స్ :** యంగ్ టైగర్ ఎన్టీఆర్ 'ఆర్ఆర్ఆర్' సినిమాతో గ్లోబల్ ఇమేజ్ సంపాదిం చుకున్నాడు. స్టార్ క్రికెటర్స్, హాలీవుడ్ ప్రముఖులు సైతం ఎన్టీఆర్ టాలెంట్‌కు ఫిదా అవుతున్నారు. తాజాగా తారక్ గురించి.. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. తెలుగు హీరోల్లో ఎన్టీఆర్ తనకు మంచి ఫ్రెండ్ అని, నటుడిగానూ ఎంతో అభిమానిస్తానని కోహ్లీ తెలిపాడు. 'ఓ యాడ్‌లో కలిసి నటించినప్పుడు అతని వ్యక్తిత్వానికి ఫిదా అయ్యా. ఆర్ఆర్ఆర్‌లో ఎన్టీఆర్ నటనను వర్ణించడానికి మాటలు సరిపోవు. 'నాటు నాటు' పాటకు డాన్స్ ఎంతో ఆకట్టుకుంది. నా భార్య అనుష్కతో కలిసి ఆ పాటకు రీల్స్ చేశా. ఈ సినిమాకు ఆస్కార్ వచ్చిందని తెలిసి వెంటనే 'నాటు నాటు' పాటకు గ్రౌండ్‌లో డాన్స్ వేశా' అని విరాట్ చెప్పుకొచ్చాడు. కాగా, ప్రస్తుతం కోహ్లీ వరల్డ్‌లోనే టాప్ క్రికెటర్‌గా వెలుగొందుతున్నాడు. అలాంటి కోహ్లీ.. ఎన్టీఆర్ తనకు ఫ్రెండ్ అని, అతని యాక్టింగ్ అంటే ఇష్టమని చెప్పడంతో.. తారక్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఎన్టీఆర్ గురించి విరాట్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

## మలేషియా మాస్టర్స్ ఫైనల్‌లో పీవీ సింధు ఓటమి

- చైనా క్రీడాకారిణి వాంగ్ జీయీ చేతిలో పరాజయం
- వరుస గేమ్‌లలో 21-16, 5-21, 16-21 తేడాతో ఓడిన సింధు
- పారిస్ ఒలింపిక్స్‌కు సింధుకి తప్పని నిరాశ



**విశ్వంభర, స్పోర్ట్స్ :** రెండు సార్లు ఒలింపిక్స్ పతకాలు ముద్దాడిన భారత స్టార్ షట్లర్ పీవీ సింధుకి మలేసియా మాస్టర్స్ ఫైనల్ మ్యాచ్‌లో చుక్కెదురైంది. చైనా క్రీడాకారిణి వాంగ్ జీయీ చేతిలో 21-16, 5-21, 16-21 తేడాతో సింధు ఓటమిపాలైంది. మొదటి గేమ్‌లో ఆద్యంతం ఆధిపత్యం కనబరిచిన సింధు.. ఆ తర్వాత రెండు, మూడు గేమ్‌లలో చతికిలపడింది. ముఖ్యంగా రెండో సెట్‌లో 5-21 భారీ వ్యత్యాసంతో వెనుకబడింది. సింధు తప్పిదాలను వాంగ్ జీయీ చక్కగా ఉపయోగించుకుంది. మొదటి గేమ్‌లో తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన సింధు.. రెండో గేమ్‌లో ఆ దూకుడుని ప్రదర్శించలేకపోయింది. ఇక మూడో గేమ్‌ను సింధు దూకుడుగా ఆరంభించినా వాంగ్ జీయీ అద్భుత రీతిలో పుంజుకుంది. చక్కటి ప్లేస్‌మెంట్లు, షాట్లతో రెండు, మూడు గేమ్‌లను సొంతం చేసుకుంది. దీంతో మరో రెండు నెలల్లో ఆరంభం కానున్న పారిస్ ఒలింపిక్స్‌కు ముందు మలేసియా మాస్టర్స్ గెలిచి ఆత్మవిశ్వాసాన్ని సొంతం చేసుకోవాలనుకున్న సింధుకి నిరాశే ఎదురైంది. కాగా టైటిల్ వేటలో సింధుకి మరోసారి నిరాశే ఎదురైంది. గతే రెండేళ్లుగా ఆమె ఎలాంటి టైటిల్స్ గెలవకపోవడం గమనార్హం.



# చిత్తుగా ఓడిన హైదరాబాద్

## ఐపీఎల్ 2024 టైటిల్ విజేతగా కోల్‌కతా



- 8 వికెట్ల తేడాతో గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్
- 114 పరుగుల లక్ష్యాన్ని 10.3 ఓవర్లలో ఛేదించిన కేకేఆర్
- విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన వెంకటేశ్ అయ్యర్
- అన్ని రంగాల్లో విఫలమైన సన్ రైజర్స్
- మూడోసారి ఐపీఎల్ టైటిల్ కైవసం చేసుకున్న కోల్‌కతా

**విశ్వంభర, స్పోర్ట్స్ :** ఐపీఎల్-2024 విజేతగా నిలవాలన్న సన్ రైజర్స్ హైదరాబాద్ ఆశలు నెరవేరలేదు. ఈ ఏడాది ఐపీఎల్ చాంపియన్ గా కోల్ కతా నైట్ రైడర్స్ అవతరించింది. కోల్ కతా నైట్ రైడర్స్ తో జరిగిన ఫైనల్లో పాట్ కమిన్స్ నాయకత్వంలోని సన్ రైజర్స్ అన్ని రంగాల్లో విఫలమైంది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో కోల్ కతా 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ టైటిల్ సమరంలో టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ 18.3 ఓవర్లలో 113 పరుగులకే ఆలౌట్ అయింది. ఆ స్వల్ప స్కోరును కాపాడుకునేందుకు సన్ రైజర్స్ విఫలయత్నం చేసింది. 114 పరుగుల విజయ లక్ష్యాన్ని కోల్‌కతా జట్టు 10.3 ఓవర్లలో కేవలం 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వెంకటేశ్ అయ్యర్ విధ్వంసక ఇన్నింగ్స్ తో కోల్ కతా విజయంలో కీలక పాత్ర పోషించాడు. వెంకటేశ్ అయ్యర్ 26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులతో 52 పరుగులతో అజేయంగా నిలిచాడు. మరో ఎండ్ లో ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్ కీలక ఇన్నింగ్స్ తో ఆకట్టుకున్నాడు. గుర్బాజ్ 32 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులతో 39 పరుగులు చేశాడు. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ 6 (నాటౌట్) పరుగులు చేశాడు. అంతకుముందు, ఓపెనర్ సునీల్ నరైన్ 6 పరుగులు చేసి కమిన్స్ బౌలింగ్ లో అవుటయ్యాడు. ఈ విజయంతో కోల్ కతా నైట్ రైడర్స్ పదేళ్ల తర్వాత మళ్లీ ఐపీఎల్ విజేతగా నిలిచింది. ఐపీఎల్ టైటిల్ గెలవడం కోల్ కతాకు ఇది మూడోసారి. కేకేఆర్ జట్టు గతంలో 2012, 2014లోనూ ఐపీఎల్ చాంపియన్ గా అవతరించింది. కాగా, విజేతగా నిలిచిన కేకేఆర్ జట్టుకు రూ.20 కోట్లు, రన్నరప్ గా నిలిచిన ఎస్ఆర్‌హెచ్ జట్టుకు రూ.13 కోట్ల ప్రైజ్ మనీ లభించనుంది.

### చేతులెత్తేసిన హైదరాబాద్

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ కోల్‌కతా బౌలర్లు ముందు చేతులెత్తేసింది. దీంతో 18.3 ఓవర్లలో సన్‌రైజర్స్ 113 పరుగులకే ఆలౌటైంది. టాప్ స్కోరర్‌గా నిలిచిన పాట్ కమిన్స్ (24) చివరి వికెట్‌గా వెనుదిరిగాడు. టాప్-3 బ్యాటర్లు అభిషేక్‌శర్మ(2), ట్రావిస్ హెడ్ (0), రాహుల్ త్రిపాఠి (9) సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. మార్‌క్రమ్ (20), నితీశ్ రెడ్డి (13), క్లాసెన్ (16) పరుగులు చేశారు. కోల్‌కతా బౌలర్లలో ఆండ్రీ రస్సెల్ 3, మిచెల్ స్టార్క్ 2, హర్షిత్ రాణా 2, వైభవ్ అరోరా, నరైన్, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ తీశారు.

### కన్నీటి పర్యంతమైన కావ్యా మారన్

తమ జట్టు ఫైనల్ మెట్టు వరకు వచ్చి ఓటమిపాలవడంతో సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ యజమాని కావ్యా మారన్ కన్నీటిపర్యంతమయ్యారు. ఉబికి వస్తున్న కన్నీటిని దాచలేక, ఆమె కెమెరాలకు కనిపించకుండా ఉండేందుకు అవతలి వైపుకు తిరిగి నిలుచున్నారు. కన్నీటిని తుడుచుకుంటూ తీవ్ర భావోద్వేగాలకు లోనయ్యారు. కేకేఆర్ బ్యాటర్లు పవర్ ప్లేలోనే రెచ్చిపోవడంతో మ్యాచ్ పూర్తవకముందే ఆమె మైదానాన్ని వీడినట్లు ఇన్సైడ్ స్పోర్ట్ పేర్కొంది.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana.
Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com